జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 9 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 09 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

- హెరాయిన్, మెథాంఫెటమైన్‌తో పట్టుబడిన భారతీయులు
- నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి
- ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు



## సురక్షిత రవాణా సేవలు అందిస్తాం

### ఆర్టీసీ మరింత బలోపేతం

### రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ ఉన్నతాధికారులు. పండగ సమయంలో రవాణా వ్యవస్థ, ఆర్టీసీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం. ఆర్టీసీ ఈడీలు బ్రహ్మానందరెడ్డి, అప్పలరాజు, రవీంద్ర వర్మ. అమరావతి సచివాలయంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డినీ ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈడిలు బ్రహ్మానందరెడ్డి, అప్పలరాజు, రవీంద్ర వర్మ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి రాష్ట్ర పండగ సమయంలో రవాణా వ్యవస్థ, ఆర్టీసీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఈడీలు మంత్రిని ప్రత్యేకంగా కలిసి, సంస్థ ప్రస్తుత పరిస్థితులు, సేవల విస్తరణ, ప్రజలకు మెరుగైన రవాణా - మిగతా3లో

## పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్

- "అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి
- జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది
- రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది
- ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి
- ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి



**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది. క్యాబినేట్ లో అజెండా అంశాలు ముగిశా రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. "అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. - మిగతా3లో



## దేశంలో 49 లక్షల టైఫాయిడ్ జ్వరం కేసులు నమోదు

- టైఫాయిడ్ జ్వరం సోకినవారిలో 7.3 లక్షల మంది ఆస్పత్రిలో చేరారు
- బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ద్వారా టైఫాయిడ్ జ్వరం వస్తుంది
- కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరుగుతున్నది
- ఒకటి నుంచి మూడు వారాల్లోగా లక్షణాలు కనిపిస్తాయి

## అమెరికా నౌకలను ముంచేస్తాం...

- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్
- ఇది సముద్రపు దొంగతనమంటూ రష్యా తీవ్ర విమర్శ
- వెనిజులాపై ఆంక్షల అమలులో భాగంగానే ఈ చర్య
- వెనిజులాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా



## మహిళల శక్తి నాకు తెలుసు

- ఆన్‌లైన్‌లో పొదుపు సంఘాలకు రుణాలు: చంద్రబాబు
- పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం
- ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం వస్తుంది
- ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే అని తెలిపిన సీఎం చంద్రబాబు
- మార్చిలో మళ్లీ డ్వాక్రా మహిళలను కలుస్తా



**గుంటూరు**

ఏడాదిలో లక్షమంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిదిద్ది, వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ చేయడమనే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గుంటూరులో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మార్చిలో మళ్లీ డ్వాక్రా మహిళలను కలుస్తానని, అప్పటిలోగా లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం - మిగతా3లో



## ప్రగల్భాలతో మరోసారి నవ్వుల పాలవుతున్న పాక్!

- భారత్‌తో యుద్ధం తర్వాత పాక్ మిలిటరీ సామర్థ్యానికి గుర్తింపు వచ్చిందట
- తమ యుద్ధ విమానాలకు గిరాకీ పెరిగిందంటున్న పాక్ రక్షణ మంత్రి
- రష్యా ఇంజిన్, చైనా డిజైన్.. ఇదీ పాకిస్థాన్ యుద్ధ విమానాల తయారీ సామర్థ్యం

## అమరావతిని జగన్ అడ్డుకోలేరు


- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- అవగాహన లేకుండా అమరావతిపై జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కూడా సున్నా అవుతాయని హెచ్చరిక
- మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- భూసమీకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు



**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి - మిగతా3లో

# మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఆలస్యం



**విజయవాడ :** తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలకు అంతా రెడీ అవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు జరుగుతోంది. ఇదే టైమ్‌లో ఏపీలో కూడా లోకల్ బాడీ, మున్సిపల్ ఎలక్షన్స్‌కు వేగంగా అడుగులు పడ్డాయి. ఈ జనవరిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు స్టేట్ ఈజీ సిద్ధమైంది.వార్డుల విభజన, ఓటర్ల జాబితా తయారీ స్పీడప్ చేసింది. కూటమి పార్టీలు కూడా ఎన్నికల వ్యూహాల్లో బిజీగా అయిపోయాయి. కట్ చేస్తే ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు, మున్సిపల్ పోల్స్ ఇప్పట్లో జరిగే పరిస్థితి లేదన్న టాక్ బయలుదేరింది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది.మార్చిలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. కానీ అంతలోపే జనగణన స్టార్ట్ అవుతుంది. దీంతో పంచాయితీల విలీనం, విభజన..సేమ్‌టైమ్ మున్సిపాలిటీల విలీనం, విభజనకు అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఏపీలో మున్సిపల్ ఎన్నికలు ఆలస్యం అవుతాయని అంటున్నారు. లేటెస్ట్ డెవలప్‌మెంట్ ప్రకారం జనగణన తర్వాతే ఏపీలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందట. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా మున్సిపల్ ఎన్నికలపై స్పష్టత ఇచ్చేశారు. ఈ ఏడాది కేంద్రం జనగణన నిర్వహిస్తోంది. ఈ ప్రాసెస్ అంతా పూర్తి కావడానికి కనీసం ఆరు ఏడు నెలలు పడుతుందట.జనగణన మొత్తం పూర్తి అయి.. ఓ క్లారిటీ రావాలంటే ఏడాది సమయం పక్కా పడుతుందని..2026 డిసెంబర్ వరకు జనగణన మొత్తం పూర్తవుతుందని భావిస్తున్నారట. దాంతో జనగణన కంప్లీట్ అయ్యాకే ఆ వివరాలు అన్నీ చూసుకుని కొత్త డేటా ప్రకారం ఎన్నికలు పెట్టాలనేది కూటమి ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. 2027 స్టార్టింగ్‌లో లోకల్ బాడీస్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉందట ఏపీ సర్కార్.ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 2011 జనాభా లెక్కల వివరాలే ఉన్నాయి. ఆ తర్వాత అయితే 2021లో కరోనా కారణంగా జనగణన జరగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం జనగణనను చేయాలని డిసైడ్ అయింది. దీంతో ఏపీలో ఎన్నికలు వాయిదా పడతాయని అంటున్నారు. కొత్త లెక్కలతో సామాజిక సమీకరణలు కూడా చూసుకుని పూర్తి సమాచారంతో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రిజర్వేషన్ కూర్పు చేస్తారని చర్చ జరుగుతోంది.ఇక మార్చితో మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గం గడువు ముగుస్తుంది. దాంతో పాలక మండళ్లు రద్దు అవుతాయి. అయితే తొమ్మిది నెలల నుంచి ఏడాది దాకా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే లోకల్ బాడీస్ పాలన సాగుతుందని అంటున్నారు. ఇక విజయవాడని గ్రేటర్‌గా మార్చాలనే ప్రతిపాదన ఉందట. తిరుపతి కార్పొరేషన్‌ను కూడా గ్రేటర్‌గా చేసే ఆలోచన ఉందంటున్నారు.ఈ డిమాండ్లపై కూడా జనగణన లెక్కలు వచ్చాక.. 2027లోనే ఓ అంచనాకు వస్తారని అంటున్నారు. ఫైనల్‌గా ఈ ఏడాదిలో మున్సిపల్ ఎన్నికలు అయితే ఉండవంటున్నారు. దాంతో ఇటు కూటమి పార్టీలకు..ఇటు వైసీపీకి స్థానిక వ్యూహాలు రచించేందుకు ఇంకో ఏడాది టైమ్ దొరికినట్లు అయింది.

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనగణన తరువాత ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. దీంతో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది జరిగే అవకాశం లేదని ప్రచారం మొదలైంది. 2027 ప్రథమార్థంలో జరుగుతాయని టాక్ నడుస్తోంది. కొద్దిరోజుల కిందట రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభించారు. కానీ ఇప్పుడు జనగణన తెరపైకి రావడంతో.. అది పూర్తయిన తర్వాతే ఎన్నికలు అని స్పష్టమవుతోంది.

2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ముందుగా పంచాయితీ ఎన్నికలు జరగగా.. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చివరిగా మండల, జిల్లా ప్రాదేశికాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించారు. పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరితో గడువు ముగియనుంది. అయితే ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత మిగతా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది ప్రభుత్వం. మార్చి వరకు మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్లకు గడువు ఉంది. జిల్లా పరిషత్తులకు అయితే జూన్ వరకు గడువు ఉంది.× ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. అది కొలిక్కి రావాలంటే ఈ ఏడాది డిసెంబర్ పడుతుంది. అందుకే కొత్త జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి అనుకుంటే 2027 వరకు ఆగాల్సిందే. ప్రస్తుత జనాభా లెక్కలు 2011 వరకు మాత్రమే ఉన్నాయి.. ప్రతి పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన 2021లో కరోనా కారణంగా జరగలేదు. అందుకే ఇప్పుడు జనగణన పూర్తి చేసే పనిలో ఉంది కేంద్ర ప్రభుత్వం. ఒకవేళ పాత జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలకు నిర్వహించాలి అంటే ముందుగా పంచాయతీలను పూర్తి చేస్తారు.


అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ప్రత్యేక నిధులు వర్తించవు. అదే జరిగితే గ్రామాల్లో మౌలిక వసతులు నిలిచిపోతాయి. అది ప్రభుత్వానికి ఇబ్బంది కరం. అందుకే ఎంత మాత్రం ఎన్నికలు నిర్వహించేందుకే ప్రభుత్వం మొగ్గు చూపుతోందని తెలుస్తోంది.

# అచ్చెన్నకు షాక్....



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ మంత్రి అచ్చెన్నాయుడుకు పార్టీ నాయకత్వం షాక్ ఇచ్చింది. ఆఫ్కాఫ్ ఛైర్మన్ రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ మత్స్యకారుల ఫెడరేషన్ ఛైర్మన్ ఎన్నికలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలు సీరియస్ గా తీసుకున్నారు. అచ్చెన్నాయుడు కర్నూలు జిల్లాకు చెందిన నవీన్ పేరును ప్రతిపాదించారు. కొల్లు రవీంద్ర రాంప్రసాద్ కు మద్దతిచ్చారు. అయితే ఇరు వర్గాలు క్యాంప్ లను నిర్వహించడంతో పార్టీ నాయకత్వం దృష్టికి వచ్చింది.దీంతో తాము సూచించిన వారు మాత్రమే నామినేషన్ వేయాలని పార్టీ హైకమాండ్ సూచించింది. చివరకు ఆఫ్కాఫ్ ఛైర్మన్ గా రాంప్రసాద్ పేరును అధినాయకత్వం సూచించింది. దీంతో ఆయన ఒక్కరే నామినేషన్ వేశారు. రాంప్రసాద్ కడప జిల్లాకు చెందిన వారు. దీంతో అచ్చెన్నాయుడు మద్దతిచ్చిన నవీన్ నామినేషన్ వేయలేదు. పార్టీ హైకమాండ్ కొల్లు రవీంద్ర వైపు మొగ్గు చూపినట్లయింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేసినట్లు సమాచారం. అయితే ఇందులో కీలకమైన విషయం ఏంటంటే మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడును కేబినెట్ నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. ఈ మేరకు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అయితే అదే సమయంలో అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు.అదీ పార్టీ పరంగా పదవి ఇచ్చేందుకు సిద్ధమయినట్లు తెలిసింది. అచ్చెన్నాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చేయాలని చంద్రబాబు దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది. అచ్చెన్నాయుడు సీనియర్ నేత. కొన్ని దశాబ్దాల నుంచి కింజారపు కుటుంబానికి టీడీపీతో అనుబంధం ఉంది. పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, లేనప్పటికీ ఆ కుటుంబం వేరే పార్టీ వైపు చూడలేదు. శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే కాకుండా ఉత్తరాంధ్రలోనూ టీడీపీకి మంచి పట్టున్న ఫ్యామిలీగా కింజారపు కుటుంబానికి పేరుంది. ఇప్పటికీ కేంద్రమంత్రివర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడుపై చంద్రబాబుకు కాని, లోకేశ్ కు కాని సదాభిప్రాయం ఉంది. ముఖ్యంగా లోకేశ్ కు రామ్మోహన్ నాయుడు సన్నిహితుడు కావడంతో పాటు ఎర్రన్నాయుడు కుమారుడిగా ఆయనకు కేంద్ర మంత్రి పదవి దక్కింది. రామ్మోహన్ నాయుడు ఎప్పుడూ జిల్లా రాజకీయాల్లో కానీ, ఇతర విషయాల్లోనూ జోక్యం చేసుకోరన్న పేరుంది.కానీ అచ్చెన్నాయుడు మాత్రం ఈ దఫా అనేక నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివాదాలు కూడా చంద్రబాబుకు తలనొప్పిని తెచ్చిపెడుతున్నాయంటున్నారు. ఆప్కాఫ్ ఛైర్మన్ పదవి విషయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రల మధ్య వివాదం కూడా ఈ నిర్ణయానికి కారణమంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడిని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే సామాజికవర్గం పరంగా బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని, ప్రస్తుత అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. దానివల్ల అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇచ్చినట్లవుతుందని చంద్రబాబు భావిస్తున్నారంటున్నారు. అదే సమయంలో భారీగా మంత్రివర్గంలో మార్పులు చేయాలని కూడా చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. ఎవరు ఇన్ ? ఎవరు అవుట్ ? అన్నది ఇంకా క్లారిటీ రాకపోయినా విస్తరణలో మాత్రం అచ్చెన్నను కేబినెట్ నుంచి తొలగించి పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. మరి చంద్రబాబు నాయుడు నిర్ణయంపై మరికొద్ది రోజుల్లోనే స్పష్టత రానుంది.

# కేతిరెడ్డి ఆన్ ఫైర్...



**అనంతపురం :** ధర్మవరం రాజకీయం మరింత వేడెక్కనుంది. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే మళ్లీ గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని కేతిరెడ్డి మొదలుపెట్టనున్నారు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి ధర్మవరంలో ఆయన తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై గతంలో అధికారలో ఉన్నప్పుడు కబ్జా ఆరోపణలు చేసినప్పటికీ వాటిని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరూపించలేకపోయారని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అంటున్నారు. నిజానికి గత ఎన్నికల్లో తన ఓటమిని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తట్టుకోలేకపోయారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలు, సమస్యలను వెంటనే పరిష్కరించే తనను ఓడించారంటే తాను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానంటున్నారు. అందుకే పార్టీ అధికారంలో కోల్పోయిన తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఒకానొక దశలో వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడానికి కూడా వెనుకాడలేదు. మద్యం విషయంలో తమ ప్రభుత్వం విఫలమయిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా తమకు అవకాశం లేదని చెప్పారు. సీఎంవోలో ధనుంజయ్ రెడ్డి వ్యవహార శైలిపై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నాడు ధ్వజమెత్తారు. తాను ఉన్నది ఉన్నట్లు మాట్లాడతానని, తాను వైసీపీలోనే కొనసాగుతానని తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వివరణ ఇచ్చారు. జగన్ కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను మర్చిపోవడం, వాలంటీర్లనే సర్వస్వంగా భావించడం ఈ దుస్థితికికారణమని కూడా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.అలాంటి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. కేతిరెడ్డి ఒకసారి కాంగ్రెస్ నుంచి మరొక సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో ఓటమికి తాను కారణం కాదన్న ధోరణి ఆయనలో స్పష్టంగా ఇప్పటికీ కనిపిస్తుంది.

తన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రజలతో తాను మమేకమైన తీరు ఓటమి అసాధ్యమన్న భావనలోనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. అందుకే మరొకసారి గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు మూడేళ్ల ముందే ధర్మవరంలో తిరిగి గెలుపొంది తనపై వచ్చిన విమర్శలకు చెక్ పెట్టాలన్న యోచనలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నట్లు కనపడుతుంది.

## పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్

-మొదటిపేజీ తరువాయి

ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలి" అని చంద్రబాబు అన్నారు.

**మనపై నిందలా..?**

"సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలి" అని సీఎం వివరించారు.

## సురక్షిత రవాణా సేవలు అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సదుపాయాలపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజల సౌలభ్యం దృష్ట్యా ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేయాలని మంత్రి గారు అధికారులకు సూచన చేశారు. ప్రజలకు భరోసా కలిగించే విధంగా నాణ్యమైన, సురక్షిత రవాణా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## అమరావతిని జగన్ అడ్డుకోలేరు

-మొదటిపేజీ తరువాయి

ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు. "ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు జిల్లా హెడ్‌క్వార్టర్ ఉంటుంది. ఈ వాస్తవాన్ని మరిచి జగన్ మాట్లాడుతున్నారు. ఇదే తీరుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే, ఆయనకు ఇప్పుడున్న 11 సీట్లు కూడా సున్నాకు పడిపోతాయి" అని మంత్రి నారాయణ హెచ్చరించారు. అమరావతి నిర్మాణ ప్రణాళికను వివరిస్తూ, రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా పూర్తవుతుందని, రాజధాని పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

## మహిళల శక్తి నాకు తెలుసు

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. రూ.26వేల కోట్ల నిధిని పొదుపు సంఘాలు ఏర్పాటు చేశాయన్నారు. రూ.5,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. "పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం వస్తుంది. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే. ఎక్కువ సంపాదనతో పార్లమెంట్‌లో నంబర్‌వన్ ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. కొండపల్లి శ్రీనివాస్ కూడా మొదటిసారి ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యారు. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకురావాలి. పొదుపు సంఘాల్లో కోటి 13 లక్షల మంది ఉన్నారు. మహిళల శక్తి నాకు తెలుసు. మన రాష్ట్రంలోని మహిళలు, ఉత్తర భారతదేశంలోని మహిళలకు శిక్షణ ఇచ్చారు" అని చంద్రబాబు వెల్లడించారు.

"మహిళల శక్తి నాకు తెలుసు. పొదుపుసంఘాల్లో కోటి 13 లక్షల మంది ఉన్నారు. రూ.26వేల కోట్ల నిధిని పొదుపు సంఘాలు ఏర్పాటు చేశాయి. రూ.5,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం వస్తుంది. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే.

**300కు పైగా స్టాళ్ల ఏర్పాటు**

ఈ సరస్ మేళాలో కుండలు తయారీ స్టాల్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ క్రమంలోనే తన భర్తకు ఆరోగ్యం బాగోలేదని స్టాల్ నిర్వాహకురాలు సీఎంతో చెప్పారు. దీంతో ఆమె సమస్యను తెలుసుకుని వెంటనే రూ.6 లక్షల సీఎం సహాయ నిధి నుంచి చంద్రబాబు మంజూరు చేయించారు. గుంటూరు నగర శివారులో నల్లపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సరస్ మేళా ఇవాళ్టి నుంచి ఈనెల 18 వరకు నిర్వహిస్తారు. ఈ సరస్ మేళాలో 300కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. సరస్ మేళాలో పొదుపు సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించారు.

# మూడేళ్ల కోసం పక్కా వ్యూహాలు

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ప్రస్తుతం బెంగళూరులో ఉన్నప్పటికీ, ఆయన దృష్టి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల భవిష్యత్తుపైనే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు పార్టీని మళ్లీ బలోపేతం చేయడం, మరోవైపు అధికార కూటమి వేగాన్ని ఎదుర్కొని వైసీపీని రాజకీయంగా నిలబెట్టడం, అలాగే రాబోయే మూడేళ్లలో జరగనున్న ఎన్నికల కోసం పక్కా వ్యూహాలు రూపొందించడం వంటి అంశాలపై జగన్ సీరియస్‌గా ఆలోచిస్తున్నారని సమాచారం.కొత్త ఏడాది 2026 ప్రారంభమవడంతో జగన్ ప్రజల్లోకి రావడానికి సిద్ధమవుతున్నారని అంటున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత జిల్లాల పర్యటనలకు ఆయన రంగం సిద్ధం చేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలను కవర్ చేస్తూ ఈ టూర్లు నిర్వహించాలన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు. ఈ పర్యటనలు దాదాపు ఆరు నెలల పాటు నిరాటంకంగా కొనసాగుతాయని, ఈ సమయంలో పార్టీ పరిస్థితిని పూర్తిగా అంచనా వేయాలని ఆయన భావిస్తున్నారట.జిల్లాల పర్యటనల అనంతరం పార్టీలో కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశముందని అంటున్నారు. గ్రౌండ్ లెవెల్ నుంచి వచ్చే నివేదికలు, నాయకులు మరియు కార్యకర్తల నుంచి నేరుగా అందే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా నియోజకవర్గ స్థాయిలో మార్పులు చేస్తారని అంచనా. కొందరు నాయకులకు బాధ్యతలు మారవచ్చు, మరికొందరికి కొత్త అవకాశాలు కల్పించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఇదే సమయంలో జగన్ 2027లో మరోసారి భారీ పాదయాత్రకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం కూడా బలంగా వినిపిస్తోంది. గతంలో 2017లో ప్రారంభమైన పాదయాత్ర 2019లో పార్టీకి ఘన విజయం తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అదే సెంటిమెంట్‌ను కొనసాగించాలనే ఆలోచనతో 2027ను ఎంచుకున్నారని చెబుతున్నారు. అయితే ఈసారి నవంబర్‌లో కాకుండా ఫిబ్రవరి లేదా మార్చి నుంచే పాదయాత్ర ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం.ఈసారి పాదయాత్ర మరింత భారీగా ఉండబోతోందని అంటున్నారు. సుమారు ఐదు వేల కిలోమీటర్ల లక్ష్యంతో జగన్ నడవాలని భావిస్తున్నారట. అందుకే 2029 ఎన్నికల నాటికి పాదయాత్ర పూర్తయ్యేలా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర దాదాపు 24 నెలల పాటు కొనసాగే అవకాశమూ ఉందని అంచనా.అయితే గత పాదయాత్ర సమయంలో జగన్ తల్లి విజయమ్మ , చెల్లెలు షర్మిల పార్టీ వ్యవహారాలను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. విజయమ్మ రాజకీయాలకు దూరంగా ఉండగా, షర్మిల కొత్త రాజకీయ దారిలో వెళ్లనున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీకి నాయకత్వ స్థాయిలో ఒక లోటు కనిపిస్తోందని అంటున్నారు. అందుకే జగన్ కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టారని సమాచారం. తన సతీమణి భారతిని రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాను పాదయాత్రలో బిజీగా ఉన్నా పార్టీని పర్యవేక్షించేందుకు ఆమె ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారట. ఆమెకు రాజకీయ అవగాహన కల్పించడానికి 2026 సరైన సమయమని, ఈ ఏడాదిలోనే ఆమె ఎంట్రీపై ప్రకటన వచ్చే అవకాశముందని అంటున్నారు. అయితే ఈ ప్రచారంలో ఎంతవరకు నిజం ఉందన్నది కాలమే తేల్చాల్సి ఉంది.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ వేడుక: శ్రీ లక్ష్మ విద్యా నికేతన్ లో హర్షాతిరేకం



**మడకశిర, నియోజకవర్గ ఇన్చార్జి (ప్రజా జ్యోతి)జనవరి 8:** రొళ్ళమండల కేంద్రంలోని శ్రీ లక్ష్మ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణంలో గురువారం నాడు 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాంశాల కరెస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో విద్యార్థులు విద్యాభివృద్ధిలో ముందంజ వేయాలని ఆకాంక్షం చారు. తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు. క్యాలెం డర్ రూపకల్పనలో విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిం చ డమే లక్ష్యమని ఆయన పేర్కొ న్నా రు. పాఠశాలఆవరణలోనిర్వ హించినఈకార్యక్రమంవి ద్యా ర్థుల్లో ఉత్సాహాన్ని నింపిం ది. కార్యక్రమం ముగింపులో మిఠాయిలుపంపిణీచేయ డం జరిగింది.

# గుడిబండలో ఏపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా

### గుడిబండలో ఉపాధ్యాయ సంఘం కార్యక్రమం విజయవంతం



**మడకశిర, నియోజకవర్గ(ప్రజా జ్యోతి ప్రతినిధి) జనవరి 8 :** గుడిబండ: మండలంలోని ఎం.ఆర్.సి ప్రాంగణంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రవిచంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపిటిఎఫ్ అధ్యక్షులు కె. రంగనాథ్, ఎస్.టి. గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి జై రాములు, మండల అధ్యక్షులు ఎం.వి. మంజునాథ్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. బంగారులింగ, ఆర్. విజయ్ బాబు, కె. జగన్నాథ్ నాయక్, నరహరి, డి.సి. తిప్పేస్వామి, మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధిపై ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిఆర్పీలు, ఎం.ఆర్.సి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్లం గ్రామంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మత్స్యకార గ్రామ పర్యటన



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :9 :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పల్లం గ్రామం లో పర్యటించారు మత్స్యకార నాయకులతో సమావేశం అయి వారి సమస్యలు తెలుసుకొని మత్స్యకార సమస్యలు తీర్చే విధంగ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తద్వారా గౌరవయులు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని అలాగే ఆదరణ-3 పథకం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని ఉపయోగించుకుని మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడాలని కోరారు అలాగే ఇక్కడ గ్రామస్తులు కమ్యూనిటీ హాల్, వలలు, జెట్టి నిర్మాణం, నెట్ మేకింగ్ సెంటర్, అలాగే బోటు రిజిస్ట్రేషన్లు చేయించాలని కోరారు, ఇంటర్మీడియట్ వరకు గురుకుల పాఠశాల కట్టించాలని కోరారు. పల్లం గ్రామం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలు పరిష్కరిస్తారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్, స్టేట్ సెక్రటరీ నాగిడి నాగేశ్వరావు గారు, ఇల్లింగి వెంకట రమణ, పార్టీ ప్రెసిడెంట్ మల్లాడి రామకృష్ణ, దండుప్రోలు సత్యం, దండు ప్రోలు బాలయ్య, గ్రామ పెద్ద బొమ్మిడి లింగేశ్వరరావు, సంఘాని వెంకటేశ్వర్లు, పెమ్మాడి వెంకటేశ్వరరావు మల్లాడి గోవిందు ఓలేటి శ్రీను, పెమ్మడి శ్రీను మల్లాడి శాసయ్య, గ్రామ పెద్ద అవనిగడ్డ దాసు, ఆకుల రాంబాబు, పాలిపి మహేష్, పాలిపి శ్రీరాములు, కప్పడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నంలో వైభవంగా విలాసోత్సవం..

### అధికారులకు,గ్రామ పెద్దలకు ఆహ్వానం



**ఎటపాక,జనవరి 08, ప్రజాజ్యోతి:** దక్షణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అధ్యయనోత్స వాలలో భాగంగా నిర్వహించే విలాసోత్సవ వేడుక లకు రంగం సిద్ధమైంది.ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి సంబంధించి ఎటపాక మండల అధికారులు మరియు పురుషోత్త పట్నం గ్రామ పెద్దలకు గురువారం అధికారికంగా ఆహ్వాన పత్రికలను అందజేశారు.శ్రీ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భద్రాద్రి రామయ్యకు 24 రోజుల పాటు అత్యంత వైభవంగా అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాలు మూడు దశలుగా సాగుతాయి.పగల్పత్తు వైకుంఠ ఏకాదశికి ముందు 10 రోజులు.రాపత్తు ఏకాదశి అనంతరం 10 రోజులు.విలాసోత్సవం చివరి 3 రోజులు నిర్వహించే ఈ సేవతో అధ్యయనో త్సవాలు సంపూర్ణమవుతాయి.గత ఆరు సంవత్సరాలుగా హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఈ విలాసోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతోంది.ఈ ఏడాది కూడా జనవరి 10, 2026న పురుషోత్తపట్నం గ్రామంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ పక్కన ఉన్న శ్రీ గోకులరామాలయంలో ఈ వేడుకను నిర్వహించనున్నారు.ఈ ఉత్సవానికి రావాలని కోరుతూ ఎటపాక మండల తహసీల్దార్ (ఎమ్మార్వో), ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ), సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)లతో పాటు గ్రామ పెద్దలను నిర్వాహకులు కోరారు. హరిచంద్ర నాయక్ మరియు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి స్వయంగా వెళ్లి అధికారులకు ఆహ్వాన పత్రికలను అందజేసి,కార్యక్రమ విశిష్టతను వివరించారు.ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# వైసీపీ సంస్థాగత సమావేశం



**కుక్కనూరు,ప్రజా జ్యోతి,జనవరి 8 :** వైసీపీ పార్టీ సంస్థాగత విస్తృత స్థాయి సమావేశం మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, పోలవరం నియోజకవర్గ ఇంచార్జి తెల్లం బాలరాజు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వైకాపా పార్టీ అంటే అధికారం కోసం రాజకీయాలు చేయదని ప్రజల కోసం పోరాటం,సంక్షమం కోసం పని చేస్తుందని అన్నారు.పార్టీ సంస్థాగత నిర్మాణంకాగితాలపై ఉన్న మార్గదర్శకాలు కాదని,ఇవి ప్రజల్లోకి పార్టీని మరింత లోతుగా తీసుకెళ్లే ఆయుధాలని అన్నారు.ప్రతి గ్రామంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా గర్వంగా ఎగరాలంటే కమిటీలు గట్టిగా పనిచేయాలని అన్నారు.జిల్లా కమిటీలు,యువజన, మహిళా,రైతు,కార్మిక విభాగాలు అన్నీ ఒకే లక్ష్యంతో పనిచేయాలనిప్రజల గుండెల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నిలపాలని అన్నారు.ప్రజల మధ్య ఉండే,ప్రజల గొంతుగా మాట్లాడే,ప్రజల కోసం పోరాడే నాయకత్వమే కావాలని అన్నారు. ఐక్యతతో,ఆత్మవిశ్వాసంతో,ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సంస్కృతి అని గుర్తు చేశారు.ఈ సంస్థాగత నిర్మాణం ద్వారా పార్టీని బలోపేతం చేస్తామనిప్రజల నమ్మకాన్ని మరింత గట్టిగా సంపాదిస్తాం అని వైయస్సార్ ఆశయాలే దారి,జగన్ నాయకత్వమే మన బలం,ప్రజలే మన అధికారం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కుక్కునూరు సర్పంచ్ రావు మీనా, జడ్పీటీసీ కుంజ నాగేశ్వర్రావు, వైస్ ఎంపీపీ.1 గాడిద రామచంద్రం,యువజన విభాగ అధ్యక్షుడు నవీన్ వర్మ,యువ కార్యకర్తలు మారపాక రాము, కొమ్ము వీరబాబు,నాయకులు ముప్పాల సత్యనారాయణ,రావు వినోద్,బిక్కసాని ఉమేష్ బాబు,రాయి సత్యనారాయణ,వివిధ అనుభంధ సంగాల నియోజకవర్గ అలాగే మండల అధ్యక్షులు,నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల ద్వారా రైతులకు వ్యవసాయ భారం తగ్గుతుంది:





### గుమ్మనూరు నారాయణస్వామి

### డ్రోన్ పైలెట్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించిన గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు జనవరి 8 (ప్రజా జ్యోతి):** డ్రోన్ల ద్వారా రైతులు పొలాలలో మందులు పిచికారి ఎంతో సులభంతరం అవుతుందని, ఈ డ్రోన్ల ద్వారా రైతులకు వ్యవసాయ భారం కూడా తగ్గుతుందని టిడిపి గుంతక ల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. గురువారం స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో భూసార పరీక్ష మరియు డ్రోన్ పైలెటింగ్ శిక్షణా తరగతు ల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నా రు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య వ్యవహరించారు. భూసార పరీక్ష మరియు డ్రోన్ పైలెటింగ్ శిక్షణా తరగతులు కళాశాలలో జనవరి 2, నుండి జనవరి 8, వరకు ఎయిరిస్ ఆగ్రో లిమిటెడ్ ముంబై వారి ఆధ్వర్యంలో జరిగాయి. ట్రైనర్స్ జి. నరేష్, ఎం. శ్రీకాంత్, బి. పవన్, వి. శ్రీనివాస్, డి.ఎస్. నాయుడు మరియు దుష్యంతి విద్యార్థు లకు శిక్షణ తరగతులు తీసుకో వడం జరిగింది. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాల నైపుణ్య శిక్షణా తరగతులను అందిస్తుంది. విద్యార్థులందరూ వాటిని చక్కగా వినియోగించు కొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. మన కళాశాలలో చదివే విద్యార్థులు దాదాపుగా వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండే వస్తారు కాబట్టి వారికి భూసార పరీక్ష మరియు డ్రోన్ పైలెటింగ్ శిక్షణ తరగతులు నూటికి నూరు శాతం ఉపయో గపడతాయని తెలిపారు. అలాగే మన కళాశాలలో ఆరు కోట్ల రూపాయలతో గర్ల్స్ హాస్టల్లో నిర్మాణం పూర్తి చేసుకుంటుందని,త్వరలోనే పేదల విద్యార్థినుల చదువుల కు మరింత మంచి అవకాశం దక్కుతుంది.20 లక్షల ఉద్యోగా లు కల్పిస్తాం అన్న ఎన్నికల హామీలో భాగంగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి పెట్టుబడిదారులను తీసుకువస్తున్నారు.పెట్టుబడులు వస్తే పరిశ్రమలు పెరిగి విద్యార్థులకు ఉద్యోగ అవకాశా లు కలుగుతాయి. అలాగే విద్యావ్యవస్థలో కూడా గొప్ప గొప్ప మార్పులను తీసుకువ చ్చి మధ్యాహ్న భోజనాన్ని కూడా ఇంటర్ వరకు అందిస్తు న్నారు, అదే స్ఫూర్తితో మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేద విద్యార్థుల కోసం మన డిగ్రీ కళాశాలలో పల్లెల నుండి వస్తున్న వారికి మధ్యాహ్నం భోజనం సౌకర్యం సొంత నిధులతో కల్పిస్తున్నా రని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ మన కళాశాలలో పి. యం. ఉష జిఐఈఐ పథకం ద్వారా నిర్వహించబడుతున్న శిక్షణా తరగతులను విద్యార్థులు బాగా ఉపయోగించుకుని సత్ఫలితాలను పొందాలని సూచించారు. రాష్ట్రంలో ఐదు కళాశాలలో మాత్రమే ఈ అవకాశం ఉంది. పి. యం. ఉష జిఐఈఐ పథకం మన కళాశా లకు రావడం విద్యార్థుల అదృష్టం. ఈ పథకాన్ని విద్యార్థులందరూ ఉపయోగించుకుని సత్ఫలి తాలు పొందాలని సూచించా రు. పి. యం. ఉష జిఐఈఐ కోఆర్డినేటర్ ఏ. రవి శంకర్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు మన కళాశాలలో నాలుగు రకాల నైపుణ్య శిక్షణ తరగతు లు జరిగాయి.అవి విజయవం తంగా నిర్వహించామని చెప్పారు. అనంతరం డ్రోన్ లో శిక్షణ తీసుకున్న 100 మంది విద్యార్థులకు గుమ్మనూరు నారాయణస్వామి ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని గుమ్మనూరు నారాయణస్వామి వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు, యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి పజులు, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ సద్దాం హుస్సేన్, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు అంజి, బిజెపి మహిళ రాష్ట్ర నాయకురాలు వనగొంది విజయలక్ష్మి, హనుమంతు, మరియు కూటమి నాయకులు మరియు ఎయిరీస్ ఆగ్రో లిమిటెడ్ మేనేజర్ రాజశేఖర్, భూసార పరీక్ష కోఆర్డినేటర్ భీమ్ లింగయ్య, డ్రోన్ పైలెటింగ్ కోఆర్డినేటర్ రాఘవేంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల వైద్య ఖర్చులకు వసుధ పౌండేషన్ ఆర్థిక సాయం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 8. :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ముగ్గురు పేదలకు వసుధ ఫౌండేషన్ ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.30,000 ఆర్థికసాయం అందజేసింది. నరసాపురం మండలం ధర్బరేవు గ్రామానికి చెందిన చేకూరి నరసింహారాజుకు రూ. 10వేలు, లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన కౌరు సాయి వెంకట ప్రవీణ్ కు రూ. 10వేలు, యలమంచిలి మండలం చించినాడ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తెన్నేటి వెంకటేశ్వరరావుకు రూ. 10వేలు చొప్పున వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆర్థిక సాయం పంపిణీ చేశారు. సంబంధిత చెక్కులను పాల కొల్లు లో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు గురువారం తన నివాసం వద్ద దర్బరేవు ఎంపీటీసీ సత్యవతి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, ఎంపీటీసీ సత్యవతి వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ సేవల్లో అలసత్వం వద్దు:

### కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల జనవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రభుత్వ శాఖల సేవలు ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా తెలిపారు. గురువారం చీరాలలోని మోటార్ వాహనాల తనిఖీ అధికారి (ఎంవీఐ) కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పనితీరును పరిశీలించారు.ప్రభుత్వ లక్ష్యలకు అనుగుణంగా యంత్రాంగం పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసిన కలెక్టర్, వాట్సాప్ గవర్నెన్స్, వాహన్, సారథి వంటి ఆన్‌లైన్ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యాలయంలో అందుబాటులో ఉన్న సేవల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, ఆన్‌లైన్ విధానాల ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందేలా చూడాలన్నారు.వాహనాల రిజిస్ట్రేషన్, లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తులు, జారీ ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయంలోని పాత, కొత్త దస్త్రాల నిర్వహణను పరిశీలించి, హాజరు పట్టికతో పాటు బయోమెట్రిక్ వ్యవస్థ వినియోగంపై ప్రశ్నించారు. ఆన్‌లైన్ హాజరుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.లైసెన్స్ రెన్యువల్ కోసం ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్లో కొన్నివి పెండింగ్‌లో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే వాటిని పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన లైసెన్స్ అభ్యర్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మధ్యవర్తులు, ఏజెంట్లను ఆశ్రయించకుండా ప్రజలు నేరుగా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ సేవల పనితీరును తెలుసుకునేందుకే ఈ తరహా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డ్రైవింగ్ పరీక్షల కోసం ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయాలని, కార్యాలయానికి సొంత భవనం కేటాయించాలని ఎంవీఐ కె. రవికుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ తనిఖీల సమాచారం అందుకున్న చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్ అక్కడికి చేరుకోగా, కలెక్టర్ వెంట తహసిల్దార్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పెద్దపూడిలో కార్డాన్ అండ్ సెర్చ్ ఉ 29 వాహనాలు సీజ్

**బాపట్ల జనవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీసులు గురువారం తెల్లవారుజా మున అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపూడి గ్రామంలో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.రేపల్లె డిఎస్పీ ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చుండూరు, రేపల్లె టౌన్, రేపల్లె రూరల్, వేమూరు సీఐలు, అమర్తలూరు, భట్టిప్రోలు, కొల్లూ రు, చెరుకుపల్లి, నిజాంపట్నం, అడవులదీవి, నగరం పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్సైలు, సిబ్బందితో కలిపి మొత్తం 55 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఉదయం 4 గంటల నుంచి 8.30 గంటల వరకు గ్రామమంతటా విస్తృతం గా తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని మొత్తం 29 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 26 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక కారు ఉన్నాయి.కార్యక్రమం అనం త రం డిఎస్పీ గ్రామ ప్రజలతో స మావేశమై గంజాయి వంటి మ త్తు పదార్థాల వినియోగం వల్ల తలెత్తే ఆరోగ్య, సామాజిక సమ స్యలపై అవగాహన కల్పించా రు. మత్తు పదార్థాల కలిగివు న్నా, విక్రయించినా లేదా సే వించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా రు.చట్ట వ్యతిరేక కార్యకలాపా లపై స మాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టే షన్ ఎస్‌హెచ్‌వోలకు లేదా డ యల్ 112కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు



### రోడ్డు ప్రమాదాలు...కేవలం వార్తలు కావు

# అవి ఎన్నో కుటుంబాల కన్నీళ్లు

**పోరుమామిళ్ల జనవరి 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ప్రతి ప్రాణం విలువైనదనే ఆలోచనతో పొరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ హేమసుందర్ గారు మరియు ఎస్ఐ కొండారెడ్డి గారురోడ్డు భద్రతపై కఠిన చర్యలు చేపట్టారు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రైవేట్ స్కూల్, కాలేజ్ బస్ డ్రైవర్లకు ముఖ్యమైన సూచనలు చేశారు ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా కంటి పరీక్ష చేయించుకోవాలి వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్నిరంతరం నిర్వహించాలి యూనిఫాం ధరించి బాధ్యతతో విధులు నిర్వహించాలి విద్యార్థినుల పట్ల గౌరవంగా, సభ్యంగా వ్యవహరించాలని సూచించారు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు మన పిల్లల భద్రత కోసం గురించి మన రోడ్ల సురక్ష కోసం రోడ్డు నియమాలు పాటిద్దాం రోడ్డు భద్రత మన అందరి బాధ్యత





# నల్లబల్లి గ్రామములో రీ సర్వే చేస్తున్న అధికారులు





**ప్యాపిలి జనవరి 08 ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని కలచట్ల పంచాయతీ పరిధిలో ని నల్లబల్లి గ్రామములో భూములు రీ సర్వే కార్యక్రమాన్ని శు క్రవారం ప్రారంభించినట్లు మండల సర్వేయర్ స్వరూప విలేకరులకు తెలియజేశారు. రిసర్వే లో భాగముగాపూజ చేసి రిసర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ. మీ పొలం యందు ఉన్న బ్రిటీష్ కాలం నాటి పాత సరిహద్దు రాళ్ళను బయటకు కనపడేలా ఉంచాలి అనిమట్టి,రాళ్ళు, కంపలు పడి లోపల ఉంటాయి. మీకు తెలిసినవి మీకు కనపడేవి మాత్రం బయటకు కనపడేలా ఉంచితే సర్వే చేయుటకు రిసర్వే సిబ్బందికి చాలా సులభ తరంగా ఉంటుందని. రైతులు మీ భూములు హద్దులను రీసర్వే సిబ్బందికి సూచించి. వారికి సహకరించవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభు త్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం భూ రీసర్వేను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహిస్తున్నట్లు మండల సర్వేయర్ స్వరూప తెలిపారు. భూ రీసర్వే నిర్వహణ సమయంలో రైతులు తమ పొలాల్లో హాజరై, రెవెన్యూ సిబ్బందితో సమన్వ యం చేసుకుంటూ భూముల సరిహద్దులను స్వయంగా నిర్ధారించుకోవాలని సూచించారు. ఈవిధంగా చేయడంవల్ల భవిష్యత్తులో భూ వివా దాలు తలెత్తకుండా స్పష్టత ఏర్పడుతుందని పేర్కొన్నారు.

## వృద్ధ దంపతుల మీద దాడి చేసిన వారిపై కేసు నమోదు

**కుక్కనూరు,ప్రజా జ్యోతి,జనవరి 8 :** మండలం లోని వింజరం గ్రామానికి చెందిన వృద్ధురాలు కరేటి చిట్టెమ్మ ఇచ్చిన (70)ఫిర్యాదు మేరకు,ఆమె భర్త కరేటి కృష్ణయ్య (80 )లపై జరిగిన దౌర్జన్యం,బెదిరింపుల ఘటనకు సంబంధించి కుక్కునూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 2/2026 గా కేసు నమోదు చేయబడినదని కుక్కనూరు ఎస్సై తెలిపారు.ఫిర్యాదు ప్రకారం,వృద్ధ దంపతుల కుమార్తె చిమడబోయిన మంగమ్మ,ఆమె కుటుంబ సభ్యులు మేకల లావణ్య, మేకల వెంకట్,మేకల రేఖ శ్వేతలు కలిసి,వారి వ్యవసాయ భూములకు వచ్చిన పోలవరం ముంపు పరిహార డబ్బులను మోసపూరితంగా వారి ఖాతాల నుండి తమ ఖాతాలకు బదిలీ చేసుకొని,అలాగే వారి గొర్రెలు,మేకలను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.ఈ విషయమై ప్రశ్నించినందుకు వృద్ధ దంపతులను అసభ్య పదజాలంతో దూషించి, బెదిరింపులు చేసినట్టు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగిందని కుక్కనూరు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

## గండికోట ఉత్సవాలకు హెలికాప్టర్ ప్రయాణం




**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలుఉ2026 సందర్భంగా పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు గండికోట ప్రాంతంలో తొలిసారిగా హెలికాప్టర్ రైడ్ ప్రారంభించారు.సూర్య ఇరిగేషన్ విహంగ అడ్వెంచర్స్ వారి ఆధ్వర్యంలో ఈ హెలికాప్టర్ రైడ్‌ను నేడు కడప ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ప్రారంభించారు. హెలికాప్టర్ ప్రయాణం ద్వారా కడప నగరం మరియు కడప జిల్లా సహజ సౌందర్యాలు అద్భుతంగా దర్శనమిస్తున్నాయని, పర్యాటకులు అలాగే కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఒక మరిచిపోలేని అనుభూతిని పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ హెలికాప్టర్ రైడ్‌కు 5 నుంచి 6 నిమిషాల ప్రయాణానికి రూ.5 వేలు చార్జీగా నిర్ణయించారు.

# చిరుత దాడిలో రైతు ఆవు మృతి

### ఆవుల గుంపుపై చిరుత దాడి

### చిరుత దాడితో గ్రామస్తుల్లో భయం

**మడకశిర, నియోజకవర్గ ఇన్చార్జ్ (ప్రజా జ్యోతి) జనవరి 8:** రోళ్ళా: మండలంలోని హెుట్టబెట్ట గ్రామ శివారులో చిరుతపులి దాడిలో ఒక పాడి ఆవు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. గురువారం ఉదయం గ్రామానికి సమీపంలోని కొండ ప్రాంతంలో మేత మేస్తున్న ఆవుల గుంపుపై చిరుతపులి ఆకస్మికంగా దాడి చేసింది. ఈ దాడిలో హెుట్టబెట్టకు చెందిన రైతు ప్రకాశ్‌కు చెందిన ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం అధికారికంగా పోస్ట్‌మార్టం నిర్వహించి, ఆవును ఖననం చేశారు. గ్రామస్థుల భద్రత దృష్ట్యా పరిసర ప్రాంతాల్లో గస్తీ బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. గ్రామస్తులు చిరుతల సంచారంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, చిరుతల సంచారాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని వారు అటవీ శాఖను కోరుతున్నారు.

# అశోక్ కుమార్ ను సన్మానించిన కోవ్వాసు జగదీశ్వరి,విజయ్ నాయక్ దంపతులు.




**జనవరి..8 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** అరకు నియోజకవర్గం పెదబయలు మండల ఉప అధ్యక్షులు , లక్ష్మపురం సర్పంచ్ ,టిడిపి యువ నాయకులు అశోక్ కుమార్ గురువారం పోలవరం మండలం చేగుంటపల్లి శాప్ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కోవ్వాసు జగదీశ్వరి,విజయ్ నాయక్ దంపతులు అశోక్ కుమార్ కు సాలువా కప్పి సత్కరించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, క్రీడల గురించి చర్చించారు.

# ఓణిల వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మ



**చింతూరు,జనవరి 8 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం చింతూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంటి దేవి దంపతుల కుమార్తె ఓణిల వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుక కు మాజీ ఎమ్మెల్యే,రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పిల్లలు ఆరోగ్యంగా,విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షంచారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిచ్చుడి మురళి, ఎంపీపీ సవలం అమల, మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎమ్‌డీ జిక్రియా,ఉప సర్పంచ్ ధర్మల విప్లవ్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా మరియు డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహనా



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి: 9 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం.ముమ్మిడివరం మండలం తానే లంక డా. బి. ఆర్ అంబేద్కర్ గు రుకుల పాఠశాలను విజి టింగ్ చేసి విద్యార్థులకు మలేరియా మరియు డెం గ్యూ వ్యాధుల గురించి పిల్ల లకు అవగాహన కల్పిం చారు. మరియు స్కూల్ వాతావరణం పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా గ్రౌండ్లెవెల్ చేయాలని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు చూచించారు.ఈయన తో సబ్ యూనిట్ అఫీసర్ రాజకుమార్, హెల్త్ అసిస్టెంట్ మీరా సాహెబ్, సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరిం చవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చి,వారి సమస్యలను పరిష్కరించడమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.బాధితుల విన్నపాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి భరోసా కల్పిస్తాం అని తెలియజేశారు.

## నిజాయితీగా పనిచేసే వాళ్లకు గుర్తింపు లేదు.



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, జనవరి 8 :** అధికారం లో ఉన్న టీడీపీ పార్టీని కార్యకర్తలు అప్పుడే విడుతున్నారు. తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న చీరవల్లి,మాధవరం టీడీపీ కార్యకర్తలు.వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరావు,పోలవరం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు, పార్టీలోకి వచ్చిన వారు వరక రవికుమార్,యర్నశీ ప్రవీణ్, సారంగీ రాంబాబు,సున్నాం సురేష్,సున్నాం ప్రవీణ్, సరియం శివ ఉండగా,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మేము ఎంతో ఆశతో,నమ్మకంతో టీడీపీ లో పనిచేశామని,ప్రజల సమస్యలకు అక్కడ సరైన ప్రాధాన్యత లేదని అన్నారు.నిజాయితీగా పని చేసే కార్యకర్తలకు గుర్తింపు లేదని అన్నారు.పేద,బడుగు, బలహీన వర్గాల గొంతుక అక్కడ వినిపించడం లేదని అందుకే స్పష్టమైన ఆలోచనతో టీడీపీని విడిచిపెట్టి వైయస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నామని అన్నారు. అధికార టీడీపీ పార్టీకి కార్యకర్తలే బలం,ఆ కార్యకర్తలే పార్టీని విడుతున్నా రంటే,మండలంలో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉందనేది జిల్లా,రాష్ట్ర నాయకులు దృష్టి పెట్టాలని కొందరు కార్యకర్తలు అంటున్నారు.

## పశువుల షెడ్డు నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల



**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం సోములవారి పల్లె పంచాయతీ సోములవారి పల్లె గ్రామం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు బైరగాని సుగుణ,బత్తల లక్ష్మ పేరు మీద మంజూరు అయిన నూతన పశువుల షెడ్డు నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో కే.సి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి,సోములవారి పల్లె మాజీ సర్పంచ్ సాంబశివుడు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,పశు సంవర్ధక శాఖ ఎ.డి ధనుంజయ రెడ్డి, ఏపీవో మహేశ్వర్ రెడ్డి, సోములవారి పల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**బుట్టాయిగూడెం జనవరి 8 (ప్రజా జ్యోతి):-** ఏజెన్సీ ప్రాంతంలోని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు.పంచాయితీరాజ్ శాఖ పర్యవేక్షణలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.4-50 కోట్ల వ్యయంతో మండలంలోని బూసరాజుపల్లి నుండి జంగారెడ్డిగూడెం బైపాస్ వరకు నిర్మించిన రహదారిని గురువారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బూసరాజుపల్లిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని మౌనిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తుందని అన్నారు.మన్యం ప్రాంతంలోని అన్ని రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పాటు పడుతుందని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బాలరాజు పుట్టినరోజు సందర్భంగా కొయ్యలగూడెం లో ఏర్పాటు చేసిన వేదిక వరకు కూటమి నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరాటం సాయి,గడ్డమనుగు రవి,కరాటం ఉమామహేశ్వరరావు,కరాటం రెడ్డి నాయుడు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దొంగ హల్చల్!




**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు పట్టణం, నంద్యాల్ రోడ్ లోని వినాయక నగర్ (ఓం శాంతి వీధి) లో గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి 4:30 వరకు దొంగ హల్చల్ ఇండల్లో చొరబడి చోరీ చేసేందుకు ప్రయత్నించడంతోపాటు, పలు స్కూటర్లను దొంగిలించేందుకు ప్రయత్నం. స్థానికులు గమనించి దొంగను పట్టుకునేందుకు ప్రయత్నించగా దొంగ దొరక్కుండా స్థానికులను ముప్పు తిప్పలు పెట్టాడు. ఎట్టుకేలకు స్థానికులు దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

## బాపట్ల మున్సిపాలిటీలో పల్లెవాసన పూసిన సంక్రాంతి సంబరాలు



**బాపట్ల జనవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బాపట్ల పురపాలక సంఘం పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు పల్లె సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచాయి. రంగురంగుల ముగ్గులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గొబ్బెమ్మల సందడితో మున్సిపాలిటీ ప్రాంగణం సంప్రదాయ వైభవంతో కళకళలాడింది.ఈ వేడుకలకు మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాపట్ల కూటమి పట్టణ అధ్యక్షుడు గొల్లపల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మెప్మా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఈ కార్యక్రమం సాగింది.సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు మహిళల్లో విశేష ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయబద్ధమైన ముగ్గులతో మహిళలు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించగా, ఉత్తమ ముగ్గులు వేసిన వారికి కమిషనర్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ జి. రఘునాథరెడ్డి మాట్లాడుతూ,పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు చేరవేస్తాయి. మహిళల చురుకైన భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగడం సమాజానికి శుభసూచకం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మల్లికార్జున్ రావు, రెవెన్యూ అధికారి ఎస్.కె. జబ్బర్, మెప్మా సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలకు ప్రత్యేక శోభ చేకూర్చారు..

## ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభించిన కొవ్వాసు జగదీశ్వరి



**జనవరి..8 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** సంక్రాంతి క్రీడా సంబరాలలో భాగంగా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం లో యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొవ్వాసు. జగదీశ్వరి, మాట్లాడుతూ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు – ఒక సమగ్ర నివేదిక?ప్రీమియర్ లీగ్ అనేది క్రీడా ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఫార్మాట్. అంతర్జాతీయంగా ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ (జుూా) ప్రసిద్ధి చెందగా, భారతదేశంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) క్రీడా రంగాన్ని మలుపు తిప్పింది. దీని స్ఫూర్తితో గ్రామీణ మరియు పట్టణ స్థాయిల్లో స్థానిక క్రీడలను ప్రోత్సహించడానికి అనేక "ప్రీమియర్ లీగు పోటీలు నిర్వహించబడుతున్నాయి. .క్రీడల ప్రారంభం మరియు ఉద్దేశ్య.క్రీడలు యువతలో క్రమశిక్షణను, పట్టుదలను మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. ముఖ్యంగా స్థానిక స్థాయిలో నిర్వహించే ప్రీమియర్ లీగ్ పోటీల

**ప్రధాన ఉద్దేశ్యాలు:** ప్రతిభా అన్వేషణ: మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి సరైన వేదికను కల్పించడం.ఆరోగ్య అవగాహన: వ్యాయామం మరియు క్రీడల పట్ల ప్రజల్లో ఆసక్తిని పెంచడం.సామాజిక ఐక్యత: క్రీడల ద్వారా ప్రజల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడం సంక్రాంతి పండగకు యువత జూదాలకు దూరంగా ఉంటూ సాంప్రదాయ క్రీడల వైపు ఆసక్తిని చూపించాలన్నారు. జూదం డబ్బును మనశ్శాంతిని పోగొడితే సాంప్రదాయ ఆటలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి అన్నారు. గెలుపోటములకు అతీతంగా ఆటపై దృష్టి సారించి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులకు మరి ఎన్నో మంచి అవకాశాలు ఉంటాయని ఆమె సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగాక్రీడా పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్,బుట్టాయిగూడెం ఎస్ ఐ దుర్గా మల్లేశ్వర రావు , రాష్ట్ర నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గారావు,టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యరమల్ల. రాజు, కొవ్వాసు. శివ శంకర శ్రీనివాస్ దొర, డాక్టర్ సురేష్ , వెంకటేశ్వరరావు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించే అంతవరకు ఉద్యమం ఆగదు

సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర,



**పత్తికొండ జనవరి 8 (ప్రజా జ్యోతి) :** పత్తికొండ పట్టణంలోని స్థానిక కే డి సి సి బ్యాంక్ ఎదురుగా సహకార సంఘం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, సిపిఎం అనుబంధ సంఘం ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి.కాశన్న, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కరించే అంతవరకు ఉద్యమం ఆగదని వారు ఘాటుగా స్పందించారు. దేవుడు కరుణించిన పూజారి కనికరించలేదన్న చందంగా బుధవారం కో-ఆపరేటివ్ మినిస్టర్ అచ్చం నాయుడు చర్చలకు పిలిచినా ఆర్ సి ఎస్ కమిషనర్ అహ్మద్ బాబు ఉద్దేశపూర్వకంగానే సెలవు పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాలుగవ రోజు దీక్షలో సహకార సంఘం ఉద్యోగులు గిరీంద్ర, మధు, రాజశేఖర్, యేసు ప్రవక్త, సతీష్, జి. రామకృష్ణ, ఆనందు, రమేష్, అనిల్, దీక్షలో కూర్చోగా వీరికి చక్రాల ఎంపిటిసి రాజు, కప్పే లింగన్న, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర, రాముడు, పి.కాశన్న, పూలమాలవేసి దీక్షకు మద్దతు తెలిపారు. సాయంత్రం సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర వారికి తేనేటి జ్యూస్ ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉద్యోగులు రహంతుల్లా, గిడ్డయ్య ఏసు ప్రవక్త,మల్లికార్జున, చాంద్బాషా, శివ శంకర్ గౌడ్, రమణ, ఎర్రి స్వామి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 :** శిరివెళ్ల మండల పరిధిలోని గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా: జి పద్మావతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యా డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు సంక్రాంతి సంబరాల కన్వీనర్ నేతృత్వంలో 5 రకాల విభాగాలలో పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా:; భవ్య శ్రీ పాల్గొని సంక్రాంతి సంబరాల విశిష్టతను తెలియజేశారు.రంగుల గాలిపటాలు ఎగరవేయడం, ముగ్గులు జానపద గీతాలు కళాశాల వైస్ ప్రిన్సిపల్ జనార్ధనుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎ స్టీ యు పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ..

ఈ మెటీరియల్ చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని నా కోరిక.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ జనవరి 8( ప్రజా జ్యోతి) :** కుందుర్పి ఎస్ టి యు మండల సహాయ సహకారాలతో పదవ తరగతి విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్టియు రాష్ట్ర అకాడమీ నిపుణుల కమిటీ ద్వారా స్టడీ మెటీరియల్ తయారు చేయబడింది. రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజవల్లి,బెస్తరపల్లి యందు పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, నాగరాజు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే కృష్ణమూర్తి చేతుల మీదుగా ఉచితంగ పంపిణీ చేయడం జరిగినది.ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.క్రిష్ణమూర్తి మాట్లాడుతు నిపుణుల ద్వారా తయారు చేయబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఎ.బి, సి.డి గ్రేడ్ తో పాటు సులభంగా మంచి మార్కులు తో ఉత్తీర్ణత సాధించడానికి ఉపయోగపడుతుందని ఈ మెటీరియల్ ను బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని, ఈ మెటీరియల్ నుండి 80 నుండి 90 శాతం వరకు ప్రశ్నలు పరీక్షలకు వస్తాయని ప్రతి విద్యార్థి బాగా వినియోగించుకొని, మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం యందు ఎస్టీయు మండల అద్యక్షులు కె. రేవణ్ణ మండల ప్రధాన కార్యదర్శి కె. తిప్పేస్వామి. మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున, జిల్లా నాయకులు చన్నరాయప్ప జిల్లా కౌన్సిలర్ శివలింగప్ప,జె.క్రిష్ణమూర్తి హనుమంతప్ప ,శివకుమార్, అలివేలమ్మ పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 :** దివంగత నేత భూమా నాగిరెడ్డి 62 వ జయంతి సందర్భంగా 33 లక్షల రూపాయలతో మంగళ కాలనీలో నిర్మించిన సిసి రోడ్డు ఓపెనింగ్, మరియు 30 లక్షల రూపాయలతో భూమి పూజ కార్యక్రమం, అలాగే ఎల్ ఎం కాంపౌండ్ లో 25 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించడం జరిగింది.ఆళ్లగడ్డ పట్టణంలో ఎక్కడ రోడ్లు డ్రైనేజీ సమస్య లేకుండా ప్రజలందరూ ఇబ్బందులకు గురకకుండా చూసుకుంటానని ప్రతి ఒక్క కాలనీకి సిసి రోడ్లు డ్రైనేజీలు తప్పనిసరిగా వేపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# రైల్వే డివిజనల్ కమర్షియల్ ఆఫీసర్ ను బిజెపి నేతలు కలిసి వినతి పత్రం

**బిజెపి మండల అధ్యక్షులు టైలర్ లక్ష్మన్న, మాజీ అధ్యక్షులు లక్ష్మణస్వామి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి రంగయ్య,బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆకుల దేవేంద్ర, ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షులు వల్లే వెంకటేష్, ఏబీవీపీ సీనియర్ నాయకులు బెస్త కృష్ణయ్య**

**తుగ్గలి జనవరి 8 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే స్టేషన్లో త్వరలో ప్రారంభం కానున్న ధర్మవరం నర్సాపూర్, గుంతకల్ మార్కాపురం ప్యాసింజర్ ట్రైన్లను ఆపాలని గురువారం గుంతకల్ డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే డివిజనల్ కమర్షియల్ ఆఫీసర్ ను బిజెపి నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు టైలర్ లక్ష్మన్న, మాజీ అధ్యక్షులు లక్ష్మణస్వామి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి రంగయ్య, బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆకుల దేవేంద్ర, ఎంపిటసిల సంఘం మాజీ అధ్యక్షులు వల్లే వెంకటేష్, ఏబీవీపీ సీనియర్ నాయకులు బెస్త కృష్ణయ్య లు మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి విన్నపం మేరకు రైల్వే అధికారులు ఈ ట్రైన్లను త్వరలో ప్రారంభిస్తున్నారని, అయితే ఈ ట్రైన్ లో తుగ్గలి లో ఆగడం లేదని అన్నారు. తుగ్గలి రైల్వే స్టేషన్ కు దేశంలోనే ప్రసిద్ధిగాంచిన జొన్నగిరి గోల్డ్ మెన్స్ నుండి ఎంతోమంది అక్కడ పని చేసే ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారని, అలాగే అశోకుని శిలాశాసనాలు చూసేందుకు వచ్చే పర్యాటకులు, పెరవలి రంగనాథ స్వామి ఆలయం కు వచ్చే భక్తులు, అంతేగాక ఆదోని, మంత్రాలయం, పత్తికొండ నియోజవర్గ కేంద్రాలతో పాటు దాదాపు 20 గ్రామాల నుండి ప్రజలు ఈ రైల్వే స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు అన్నారు. అంతేకాక గుంతకల్ నుండి కర్నూల్, నంద్యాల రైల్వే స్టేషన్లో మధ్య లో ఉండే రైల్వే స్టేషన్లలో అన్నింటికంటే తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి రైల్వేకు ప్రయాణికుల టికెట్ల ఆదాయం ఎక్కువగా వస్తుందని తెలిపారు. అందువల్ల తుగ్గలి స్టేషన్లో ఈ ట్రైన్ ను ఆపాలని తాము రైల్వే డిసిఎంను కోరామని, అందుకు వారు సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని హామీ ఇచ్చారన్నారు.



# 9న ఉచిత కంటి వైద్య శిబిరం

**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** యర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ (శుక్రవారం) న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు నిపుణులైన వైద్యులచే పూర్తి స్థాయి కంటి పరీక్షలు నిర్వహించబడతాయి. వైద్యుల సూచనల మేరకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ తరఫున అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయబడతాయి. అలాగే అవసరమున్న రోగులకు కంటి ఆపరేషన్లు కూడా పూర్తిగా ఉచితంగా చేయించబడతాయని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ఎర్రగుంట్ల పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన కార్యకర్తలు



**శిరివెళ్ల ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 :** సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీ మధుసూదన్ ని జనసేన పార్టీ సిరివెళ్ల మండల కన్వీనర్ పసుల నరేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, సుధాకర్, భవాని శంకర్, సురేష్, సచిన్, కుమార్, రాజు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిరివెళ్ల గ్రామంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఎస్సై మధుసూదన్ కు వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ సహకారం ఎంతో కీలకమని, ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు ముందుకు రావాలని జనసేన నాయకులు ఈ సందర్భంగా కోరడం జరిగింది.

# నిర్వాసితుల త్యాగ ఫలితమే పోలవరం

**పోలవరం నిర్వాశితులకు న్యాయం జరిగే వరకు పోరాటం**

**ఈనెల 18న ఖమ్మంలో జరిగే సీపీఐ శత జయంతి ముగింపు సభకు తరలి రావాలి**


**సీపీఐ జాతీయ కార్యదర్శి సభ్యులు రామకృష్ణ**

**గన్నవరంలో ఘనంగా సీపీఐ శత జయంతి సభ**

**ఎటపాక,జనవరి 08,ప్రజాజ్యోతి:** నిర్వాసితుల త్యాగ ఫలితమే పోలవరమనీ సీపీఐ జాతీయ కార్యదర్శి సభ్యులు కే.రామకృష్ణ అన్నారు.గురువారం పోలవరం జిల్లా, ఎటపాక మండలంలోని గన్నవరంలో సీపీఐ శత వార్షిక జయంతి సభ కందుకూరి స్వర్ణ, వాసం రాము అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా స్థానిక మెయిన్ రోడ్ నుండి సభా ప్రాంగణం వరకు ర్యాలీ గా వచ్చారు.సభని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు సర్వం త్యాగం చేస్తున్న పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇచ్చేంతవరకు సీపీఐ పోరాటం చేస్తుందన్నారు.అందుకు నిర్వాశితులందరూ సిద్ధం కావాలన్నారు.వందేళ్ళు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు.బ్రతికుంటే సీపీఐ జెండా భుజం మీద చనిపోతే సమాధి మీద అని అన్నారు. నిజమైన కమ్యూనిస్టు చనిపోయినా తన ఆదర్శాలు మిగులుతాయని తద్వారా కమ్యూనిజం అజరామరం అవుతుందని ఉద్ఘాటించారు.ఈనెల 18 న ఖమ్మం లో జరిగే సీపీఐ శత వార్షిక ముగింపు సభకు కార్యకర్తలు, అభిమానులు అందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. ముగింపు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మానవ హక్కుల సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం పుట్టిన భారత కమ్యూనిస్టు పార్టీకి మరణం లేదని, భూమిపై మనిషి ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ సభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అన్నారు. పోరాటాల త్యాగ ఫలితమే సీపీఐ వందేళ్ల చరిత్ర అని జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత్ రావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, రాష్ట్ర సమితి సభ్యులు మునీర్ ,అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, ఏలూరి జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య ,చింతూరు డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు,సహాయ కార్యదర్శి వాసం రాము, ఎస్కే రంజన్, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీను, వి.ఆర్.పురం మండల కార్యదర్శి, కర్నాటి ఏసు, నాగరాజు, తుర్రం మురళి, సీనియర్ నాయకులు సూర్య చంద్రరావు, వరద బ్రహ్మం, వేలేరుపాడు మండల కార్యదర్శి బాదిశా రాము, వెంకట చారి, లక్ష్మయ్య, సురేష్ బాబు, శ్యామల, డివిజన్ జుట్టుక కుమార్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.




# సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకోవాలి



**బుట్టాయిగూడెం జనవరి 8 (ప్రజా జ్యోతి):–** సాంప్రదాయ పద్ధతిలో పండుగలను జరుపుకోవాలని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు.మండలంలోని గురుగుమిల్లి లో గురువారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో మేళ వాయిద్యాలతో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులకు స్వాగతం పలుకారు.ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.అనంతరం సంక్రాంతి సంబరాలలో గెలిచిన విజేతలకు బొరగం శ్రీనివాసులు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వెల దుర్గారావు,పాయం గవరయ్య,కణితి రాజేష్, దువ్వెల వెంకట దుర్గారావు, కాకాన కన్నారావు,కుంజా గంగుల, కణితి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజా జ్యోతి – బ్రహ్మంగారిమఠం :** బ్రహ్మంగారిమఠం మండలంలోని నంది పల్లె వద్ద పుటా ప్రీమియర్ లీగ్ టి 10 క్రికెట్ టోర్నమెంటు ను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాణాల మల్లికార్జునరెడ్డి లు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు బాణసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పుట్టా ప్రీమియర్ లీగ్ టీ 10 క్రికెట్ టోర్నమెంట్ రెండోసారి కూడా వైభవంగా జరపడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. యువకులు ప్రతి ఒక్కరు కూడా ఈ టోర్నమెంట్ లో పాల్గొని సంక్రాంతి సంబరాలలో వైభవంగా ఆనందంగా ఆడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ ఎల్లటూరి సాంబశివరెడ్డి, పూజ శివయ్య యాదవ్, మల్లెపల్లి సర్పంచ్ భర్త చిలమల నారాయణ, పుట్టా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాజ్యోతి– బ్రహ్మంగారి మఠం :** బ్రహ్మంగారిమఠం మండలంలోని నంది పల్లె వద్ద పుటా ప్రీమియర్ లీగ్ టి 10 క్రికెట్ టోర్నమెంటు ను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాణాల మల్లికార్జునరెడ్డి లు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు బాణసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పుట్టా ప్రీమియర్ లీగ్ 10 క్రికెట్ టోర్నమెంట్ రెండోసారి కూడా వైభవంగా జరపడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. యువకులు ప్రతి ఒక్కరు కూడా ఈ టోర్నమెంట్ లో పాల్గొని సంక్రాంతి సంబరాలలో వైభవంగా ఆనందంగా ఆడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ వెల్లటూరి సాంబశివరెడ్డి, పూజ శివయ్య యాదవ్, మల్లెపల్లి సర్పంచ్ భర్త చిలమల నారాయణ పాల్గొన్నారు



# ప్రాజెక్ట్ హాస్పిటల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి శంకుస్థాపన.



**ముత్తుకూరు, జనవరి 8( ప్రజా జ్యోతి) :** ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధులు 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న ప్రాజెక్ట్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరిగింది. ప్రాజెక్టు అధికారుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై తన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ప్రాజెక్ట్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేశారు. శంకుస్థాపన స్థలం సమీపంలోనే ఉచిత వాహన కాలుష్యం మరియు ధ్రువీకరణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు సీఈవో జన్మే జయ మహా పాత్ర ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత శంకుస్థాపన చేయించారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. నాలుగు మండలాలకు ఉచితంగా వైద్యం చేసేందుకు ప్రాజెక్ట్ యాజమాన్యం హాస్పిటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. నర్సింగ్ శిక్షణ కళాశాల కూడా ఏర్పాటు చేసేందుకు ప్రాజెక్టు అంగీకారం తెలిపిందన్నారు. ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి భరోసా ఇచ్చారు. అనంతరం సీఈవో జన్మ జయ మహా పాత్ర మాట్లాడుతూ పేదలకు వైద్యం చేయడం తమ కర్తవ్యం అన్నారు. పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తండ్రి బాటలో తనయుడు పయనం




**ప్యాపిలి జనవరి 08 ప్రజాజ్యోతి:** ప్యాపిలి పట్టణం లో గురువారం రోజు మాజీ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల దండలకు బదులుగా. తెచ్చినటువంటి పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్, బెడ్ షీట్ లను ప్యాపిలి పట్టణంలోని బాలికల హాస్టల్, కస్తూరిబా హాస్టల్, దీజ బాలుర హాస్టల్ లో విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్య వినయం భవిష్యత్తును దగ్గర చేస్తాయని ప్రస్తావిస్తూ హాస్టల్ వసతులు, విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. బుగ్గన పలు విద్యాసంస్థలను డోన్ నియోజక వర్గానికి చేరువ చేశారని, విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలను అందించటం ప్రతి వ్యక్తి బాధ్యత అని అన్నారు. నేటి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువు మీద ఉన్న మక్కువతో ఇంటి వద్ద సరైన సౌకర్యాలు లేక, వారి తల్లితండ్రులకు స్థోమత లేకనే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వారికి మరిన్ని సౌకర్యాలు కల్పించటంలో ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మెట్టు వెంకటేశ్వర రెడ్డి, యర్రగుంట్ల పల్లి వెంకటేశ్వర రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, రాజా మురళీ కృష్ణ, శ్రీనివాసరెడ్డి, దివాకర్ రెడ్డి, ప్రేమసాగర్ రెడ్డి, బి.పెద్దయ్య, బాలాంజనేయులు,జూ.రమేష్ , వెంకటరంగయ్య, రామ్మూర్తి, మస్తాన్ ఖాన్, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, సుంకయ్య, కృష్ణారెడ్డి, కొండయ్య, బొర్రా మల్లిఖార్జున రెడ్డి, నాగభూషణ్ రెడ్డి,బషీర్,బోరెడ్డి రఘు, విష్ణువర్ధర రెడ్డి, కమతం పుల్లారెడ్డి, ప్రకాష్ రెడ్డి, మహీధర రెడ్డి,కలచట్ల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వడ్డీ లేని రుణాలు చెక్కుల పంపిణీ కార్యక్రమం




**ఉయ్యాలవాడ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 :** ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లె గ్రామంలో సోలార్ పరిశ్రమకు భూములు ఇచ్చిన రైతులకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ సోలార్ పరిశ్రమకు భూములు ఇచ్చిన రైతులందరికీ కృతజ్ఞతలు తెలియజేసి, ఇక్కడే కాకుండా ఆళ్లగడ్డ తాలూకాలో ఇంకా ఎన్నో పరిశ్రమలు తీసుకొని వచ్చి ఆళ్లగడ్డ తాలూకా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు తీసుకొని వస్తామని, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఆళ్లగడ్డ అభివృద్ధి కీ మంత్రి నారా లోకేష్ అన్నగారు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆళ్లగడ్డ ప్రజల తరఫున మరియు మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రామలింగయ్య పల్లె లో విద్యుత్తు లైన్ ఏర్పాటుకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ

ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు పి. వెంకటపతి



**తుగ్గలి జనవరి 8 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండలం పరిధిలోనే రామలింగయ్య పల్లె గ్రామంలో ఆర్డిటి బిసి కాలనీలో కొత్త విద్యుత్తు లైను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు పి. వెంకటపతి తెలిపారు. గురువారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు పి. వెంకటపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగయ్య పల్లె ఆర్డిటి బిసి కాలనీలో విద్యుత్తులైన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కేయి శ్యామ్ కుమార్ సిఫారస్ లెటర్ తో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను కలిసి విన్నవించడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన మంత్రి కచ్చితంగా కొత్త లైన్ ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

## సాయిబాబా గుడి వద్ద నిరుపేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసిన: ARS రతన్ టాటా ఫౌండేషన్




**గోపవరం జనవరి 8( ప్రజా జ్యోతి న్యూస్) :** గురువారం బద్వేలు పట్టణం లోగల సద్గురువు సాయి బాబా గడి వద్ద భిక్షటన చేసుకుంటున్న నిరుపేద వృద్ధులకు ARS రతన్ టాటా ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారం తో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మరియు మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి దుప్పట్లు పంపిణీ చేయడమైనది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మారెల్ల మెమొరబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రిటైర్డ్ కళాశాల అధ్యాపకుల.మారెళ్ళ శ్రీనివాసులు మరియు ఆవాజ్ కమిటీ పట్టణ అధ్య క్షలు యస్.ఎ సత్తార్ మాట్లాడుతూ అమెరి కాలో వుంటూనా ఎన్నారై. మాతృదేశంలో వుంటున్న నిరు పేదలకు సహాయం చేయడం వారికి ఆర్థిక సహాయం అందించడం వారికున్న దేశభక్తికి కోటి వందనాలు, ఆయన సేవాతత్పరత నీకి అభినందనీయమని అందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తన పేరు చెప్పు కోవడానికి ఇష్టపడని ఎన్నారై అయినా ఆ మహానుభావునికి వేల వందనాలు చిన్న సహాయం చేస్తే చాంతాడంత గొప్ప చెప్పుకోవడం ఇప్పుడున్న పరిస్థితి అలాంటిది. ఆయన ఆర్థిక సహాయం ఏ ఆర్ ఎస్ రతన్ టాటా ఫౌండేషన్ కు పంపి వారి ద్వారా పేదవారికి సేవలను అందిస్తూ. మాతృభూమికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఆ గొప్ప వ్యక్తిని ఈరోజు మనమందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది . అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ గురుమూర్తి. ఎస్ ఏ. సత్తార్. మారెళ్ళ శ్రీనివాసులు. సి.పి.ఐ నాయకులు పడిగె వెంకటరమణ,ఆవాజ్ కమిటీ సభ్యులు అన్వర్ బాష పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ గా వెంకట కృష్ణయ్య



**– చాగలమర్రి , రూరల్ జనవరి 8(ప్రజా జ్యోతి) :** మండల విద్యుత్ శాఖ ఏఈగా కుంభం వెంకటకృష్ణయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. చాగలమర్రి మండలం విద్యుత్ ఏఈ స్థానం గత కొద్ది నెలలుగా ఖాళీగా ఉండడంతో స్థానిక సబ్ ఇంజనీర్ అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆళ్ళగడ్డ ఏఈగా ఉన్న కృష్ణయ్య చాగలమర్రి కి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు,రైతులకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## భూమా సేవలు చిరస్మనీయం..



**చాగలమర్రి జనవరి 8( ప్రజా జ్యోతి ) :** దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి సేవలు చిరస్మనీయమని టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఆన్సర్ భాష, నంద్యాల పార్లమెంటరీ స్పోక్ పర్సన్ సొల్ల నాగరాజు యాదవ్, 4 వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు, టిడిపి యువ నాయకుడు జెట్టి సుధాకర్ అన్నారు. గురువారం భూమా నాగిరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. నాగిరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెట్టి బాలుడు, సుధాకర్, సురేష్, సాయి, రమేష్, డాక్టర్ నాగిరెడ్డి, గంగన్న పజిల్, ప్రతాప్ రాజా, చిన్న రాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కి కోడిపందాలు, జూదం నిషేధం పై మండల స్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు




**తాళ్లపూడి, జనవరి 8,ప్రజాజ్యోతి న్యూస్ :** సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా గ్రామాల్లో కోడి పందాలు, పేకాట, గుండాట నిర్వహిం చకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ సమావేశాన్ని తహసిల్దార్ ఎంపీడీవో, ఎస్ హెచ్ ఓ లతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మ లావణ్య మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, ఆటలు పోటీలలో పాల్గొని ఆనందంగా పండగ జరుపుకోవాలని అన్నారు. మండలంలో కోడి పందాలు, పేకాట, గుండాట నిర్వహించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు

# అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ కళాఉజాగృతి బృందం నాటక ప్రదర్శన

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి సికె దిన్నె సిఐ బాలమద్దిలేటి

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 8 :** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, కడపలో "పోలీస్ కళాఉజాగృతి బృందం" ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కళాఉజాగృతి బృందం ఇన్‌చార్జ్ జి. నరసరామ్ మరియు బృందం 'ఓ యువతా మేలుకో' అనే నాటకంతో పాటు పాటల నృత్య ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి.కె. దిన్నె సీఐ బాలమద్దిలేటి మాట్లాడుతూ, మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజంలో ఏర్పడే రుగ్మతలు, వాటి కారణంగా జరిగే అనర్థాలను వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. మత్తుపదార్థాల వినియోగం, విక్రయం, ఆశ్రయం కల్పించిన వారికి చట్టప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. మత్తుపదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు.కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సాయి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని హితవు పలికారు.ఫ్యాక్షన్ జోన్ డబ్ల్యూ. ఎస్.ఐ లక్ష్మదేవి సైబర్ నేరాలు, మహిళా భద్రత అంశాలు, అలాగే శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు వివరించారు.నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగిల్ టీం గుణశేఖర్ విద్యార్థులతో కలిసి"యువతా మేలుకో ఉ మత్తు నుంచి తేరుకో","డ్రగ్స్ వద్దు ఉ జీవితం ముద్దు","మత్తుప దార్థాలకు దూరంగా ఉందాం ఉ భవిష్యత్తును కాపాడుకుందాం"అనే నినాదాలు చేయించారు.పోలీస్ కళాఉజాగృతి బృందం ప్రదర్శించిన నాటకం, పాటలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో దాదాస్ డిఉఅడిక్షన్ సెంటర్ టీమ్ సభ్యులు రామ్మోహన్, దిలీఫ్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్, కళాశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆపదలో ఆత్మీయత - కష్టకాలంలో కొండంత అండగా యాదవ సంఘం

గుండె ఆపరేషన్ చేయించుకున్న రామకృష్ణ కి నాయకుల అభయం.. "మీ వెనుక మేమున్నాం" అంటూ భరోసా.

జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు గౌర అధ్యక్షులు రాము పోలవరం నియోజకవర్గం యాదవ్ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్.

.ఏఎంసీ డైరెక్టర్ జమ్మి కృష్ణ.

**జనవరి.. 8( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** పోలవరం యాదవ సంఘం జనరల్ సెక్రటరీ రామకృష్ణ కి మధ్యకాలంలో హార్ట్ ఓపెన్ సర్జరీ చేయడం జరిగినది కావున ఈరోజు పోలవరం వారి నివాసం వద్దకు వెళ్లి పోలవరం నియోజకవర్గం యాదవ్ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్ మరియు ముద్రగడ చెన్నారావు జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు గౌర అధ్యక్షులు రాము జీలుగుమిల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాస్ నియోజకవర్గ యాదవ సంఘం కార్యదర్శి పేరు బోయిన దామోదర్ రావు పోలవరం నియోజకవర్గ కమిటీ సభ్యులు తోట బాల రాజు రవి పి ఎంకంపాలెం పంచాయతీ ఉపసర్పంచ్ పాలగాని నాగరాజు పోలవరం యాదవ సంఘం మండల అధ్యక్షులు నాగబాబు ఏఎంసీ డైరెక్టర్ జమ్మి కృష్ణ మరియు యాదవ సంఘం నాయకులు నాలి శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన వారి నివాసం వద్ద కలిసి అవురారోగ్యాలతో ఉండాలని త్వరగా ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని వారికి ధైర్యంగా ఉండమని చెప్పి ఇప్పుడు యాదవ్ సంగం మీకు అండగా ఉంటదని ఆయనకి ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వటం జరిగినది.



# రైతుల సంక్షమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు : ఎమ్మెల్యే పితాని

ఘనంగా ఆచంట ఏఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన అతిరథ మహారథులు, కూటమి శ్రేణులు

**ఆచంట( ప్రజా జ్యోతి ) జనవరి 8 :** రైతుల సంక్షమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళని, అదే తరహాలో మార్కెట్ కమిటీలు బాధ్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు గురువారం ఆచంట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవములో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ మార్కెట్ కమిటీలు రైతు సంక్షమమే ధ్యేయంగా సన్నా చిన్నకారు రైతులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగం పై ప్రత్యేక శ్రద్ధ వహించి వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయాలనే తలంపుతో పనిచేస్తుందన్నారు. మార్కెట్ కమిటీల ఆర్థిక పరిపుష్టికే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తుందని ఎమ్మెల్యే పితాని అన్నారు. ఈ సంద ర్భంగా ఆచంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కేతా సత్యవతి, వైస్ చైర్మన్ సుబ్బారావు నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో నూతన కమిటీ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఆచంటెశ్వర స్వామి వారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎపిఐఐసి చైర్మన్,పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మంతెనరామరాజు, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పశ్చిమగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి, భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి, పొలిట్బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మ, మాజీమంత్రి పీతల సుజాత, భవన మరియూ కార్మిక సంక్షమ కార్పోరేషన్ చైర్మన్ వలవల బాబ్జి, నర్సాపురం నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, ఎమ్.డి షరీఫ్ గారు, పెద్దఎత్తున కూటమినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# చలంపాలెంలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ సంబరం

క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు: వైస్ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

శారీరక దృఢత్వానికి క్రీడలే మార్గం: టిడిపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య

**ఎటపాక,జనవరి 08,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలంలోని చలంపాలెం గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మంగేశ్వరరావు మాట్లాడుతూ..క్రీడలు యువతలో క్రమశిక్షణను, పట్టుదలను పెంచుతాయని పేర్కొన్నారు. కేవలం గెలుపోటములే కాకుండా, క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడాకారులకు సూచించారు.కీర్తిశేషుల స్మరణార్థం భారీ టోర్నీ టీడీపీ సీనియర్ నాయకులు పెనుబల్లి సాయిబాబు తండ్రి పెనుబల్లి సుబ్బయ్య,ఎడ్లపల్లి ప్రసాద్ తండ్రి ఎడ్లపల్లి సోమయ్యల జ్ఞాపకార్థం ఈ పోటీలను ఏర్పాటు చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దాతలు భారీ నగదు బహుమతులను ప్రకటించారు. విజేతలకు నగదు పురస్కారాలు, పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు పెనుబల్లి సాయిబాబు రూ. 20,016లు, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ఎడ్లపల్లి ప్రసాద్ రూ. 12,016లను అందజేయనున్నారు.చలంపాలెం మండల స్థాయి టోర్నమెంట్ కావడంతో క్రీడాకారుల నుంచి విశే ష స్పందన లభిస్తోంది.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ మాచినేని రాజేష్, సీనియర్ నాయకుడు సంద్ర రఘు తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



# జ్ఞానభారతి పాఠశాల వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే అమిలినేని.

విద్యార్థులకు వారి తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవం నేర్పాలి.

దేశభక్తితో పెంచి,దేశానికి సేవలందించే వారీగా తీర్చిదిద్దాలి.

చిన్న వయసులో పాఠశాల స్థాపించి,ఉన్నత చదువులు అందించడం గర్వించే విషయం.

మంచి చదువుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే ఏర్పాటు.

మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులు విద్యకు దూరం కాకుండా తల్లికి వందనం అందించిన ఘనత నారా లోకేష్ గారిదే.



**కళ్యాణదుర్గం : జనవరి 8,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో ఉన్న జ్ఞానభారతి పాఠశాల నందు 35వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,ఆర్డీఓ వసంత్ బాబు,మున్సిపల్ కమీష నర్ వంశీ కృష్ణ భార్గవ్,కలసి పాల్గొనగా పాఠశాల యాజమా న్యం ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ చిన్న వయసులోనే ఈ మారుమూల ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఇన్స్టిట్యూట్ గా తీర్చిదిద్దారు అంటే గొప్ప గర్వించదగ్గ విషయమని, విద్యా ర్థుల తల్లిదండ్రులు కూడా మీ చిన్నారుల పట్ల బాధ్యత తీసు కుని వారికి గురువుల పట్ల,సమాజంలో ఎలా ఉండాలి అనేది నేర్పిం చాలని,వారిని దేశ భక్తి తో పెం చి దేశానికి సేవా చే వ్యక్తు లుగా తీర్చిదిద్దాలని తెలి పారు.అదేవిధంగామారు మూ ల ప్రాం తాల్లో ఏ ఒక్క విద్యా ర్థి కూడా డబ్బు లేదనో మరొక కార ణంతో చదువుకు దూరం కా కూడదేఉద్దేశ్యంతోనేవిద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గా రు ప్ర తి ఇంట్లో ఎంతమంది చదువు తున్న అందరికి కూడా తల్లికి వందనం అందించి వి ద్యకు పెద్ద పీట వేశారని ఎమ్మె ల్యే అమిలినేని సురేంద్ర బాబు పే ర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్యే సురేంద్ర బాబుతో పా టు పాల్గొన్న వారు సీని యర్ నాయకుడు చౌలం మల్లి కార్జు న,వాల్మీకి కార్పొరేషన్ డైె ర్టర్ వైపీ రమేష్,మండల పార్టీ అ ధ్యక్షులు గోళ్ళ వెంకటే షులు, బీఎస్ఎన్ఎల్అడ్వైసరీక మి టీ మెంబర్ రామ్మోహన్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ భర్త సోమ శేఖర్,మున్సిపల్ వైస్ చైర్మన్జయంఫణి,సింగిల విం డోచైర్మన్మల్లిపల్లినారాయల,పాఠశాలకరస్పాండెంట్రమేష్బా బు వీరితో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# భూమా ఘాట్ కి వెళ్లి నివాళులర్పిస్తున్న భూమా కుటుంబీకులు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 :** దివంగత నేత భూమా నాగిరెడ్డి 62వ జయంతి సందర్భంగా, భూమా ఘాట్ కి వెళ్లి, భూమా శోభ నాగిరెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,భార్గవ్ రామ్ దంపతులు,టిడిపి యువ నాయకుడు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి పూలమాలవేసి నివా ళులర్పించడం జరిగింది.నంద్యాల మరియు ఆళ్లగడ్డ ప్రజల్లో భూమా నాగిరెడ్డి అంటే ఒక ధీమగా ఉండేది, ప్రజలు భూ మా నాగిరెడ్డి మరియు శోభ నాగిరెడ్డి ని మరువలేరని, వా రు లేని లోటు ఎంతో ఉందని తెలిపారు.ఆళ్లగడ్డ నంద్యాల ప్రజలు మాకు తల్లిదండ్రులు లేని లోటు తీరుస్తున్నారని వా రిని ఎప్పటికీ మేము మర్చిపోలేము అని, నంద్యాల ఆళ్లగడ్డ ప్రజలను ఎన్నడూ మరువలేమని ఏ అవసరం ఉన్నా కూడా, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్క రిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఆళ్లగడ్డ నంద్యాల ప్రజలను సొంత మా తల్లిదండ్రుల చూసుకుం టామని మా నాన్న ఎప్పుడు ఒ కటే చెప్పేవారని కార్యకర్తలు మనకు ఆస్తి లాంటివారని ఎ ప్పటికీ మనతోనే ఉంటారని వారిని ఎప్పటికీ వదులుకో వ ద్దని చెప్పేవారిని నాన్న చెప్పిన మాట ప్రకారం ఎవరిని వదిలి పెట్టుకోమనితెలియజేశారు. ఐదుసంవత్సరాలు మేము మా కార్యకర్తలుఎన్నోఇబ్బం దులకు గురయ్యామని,అదిగమనించి నచంద్రబాబునాయుడు మరి యు లోకేష్ అన్న, ముఖ్యంగా మంత్రి నా రా లో కేష్ అన్న ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎంతో దోహదపడు తున్నారని తెలియజేశారు.

## ఎంపీపీ కుమార్తె పుష్పవతి ఫంక్షన్‌కు ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి హాజరు



**ఎటపాక,జనవరి 08,ప్రజాజ్యోతి:**ఎటపాక మండల ఎంపీపీ కాక వెంకటేష్ కామేశ్వరి దంపతుల కుమార్తె పుష్పవతి శుభకార్య కార్యక్రమం గురువారం ఎటపాకలో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభకార్యానికి ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి హాజరై పుష్పవతి చిరంజీవిని ఆశీర్వది ంచారు.కార్యక్రమంలో జడ్పిటీసీ సుస్మిత, మండల పార్టీ అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు, రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వరరావు, చింతూరు జడ్పిటీసీ మురళి, ఎంపీపీ అమల, చింతూరు మండల పార్టీ అధ్యక్షులు వై. రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, గుండాల ఎంపీటీసీ రామిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.అలాగే కొప్పుల వెంకటేశ్వరరావు, యనమల రమేష్, సర్పంచులు కృష్ణ, తెల్లం నవీన్, ఆదినారాయణ, మోసం కన్నా, రాము, మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, తోట శశికుమార్, ఆకుల దయాకర్, కోడూరి నవీన్ కుమార్, ధార రమేష్, ధార రవి, మోట వంశి, శ్యామ్, చల్ల మణి, రాజశేఖర్, నాగరాజు, నూప ప్రసాద్ తదితరులు పాల్గొని ఎంపీపీ కుటుంబ సభ్యులకు శుభాకా ంక్షలు తెలిపారు.నాయకులు ఎంపీపీ కుటుంబానికి అభినందనలు తెలియ జేస్తూ,పుష్పవతి చిరంజీవి ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలని ఆకాంక్షంచారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్

20 మందిపై బైండోవర్ కేసులు



**పాలకొల్లు, జనవరి 8 ( ప్రజా జ్యోతి )** : సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పాలకొల్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ గురువారం మీడియాకు వెల్లడించారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, వినియోగం అరికట్టేందుకు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. ఎన్ డి పి ఎల్, డిపిఎల్, మరియు నకిలీ మద్యం కేసుల్లో గతంలో ఇన్వాల్వ్ అయిన పాత ముద్దాయిలపై నిఘా పెంచి, మొత్తం 20 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. వీరికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ, తిరిగి నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి పండుగకి వచ్చేవాళ్ళు చట్టం గురించి తెలియక అక్కడి ఎన్ డి పి ఎల్ మద్యం తీసుకువస్తే, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు ఉంటామన్నారు. ఇటువంటి మద్యం రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే, సంబంధిత వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని సీఐ శ్రీనివాస్ స్పష్టం చేశారు. పండుగల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు లేదా రవాణా గురించి సమాచారం ఉన్నట్లయితే, ప్రజలు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని సీఐ మద్దాల శ్రీనివాస్ మీడియా ద్వారా వెల్లడించారు.

# లాలాపేట హత్య కేసు: రౌడీ షీటర్‌కు కోర్టు కఠిన తీర్పు




**గుంటూరు జనవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో రౌడీ షీటర్‌కు గుంటూరు 2వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నిందితుడిపై రూ.500 జరిమానా కూడా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించింది.2014 డిసెంబర్ 23న బాధితురాలిపై వేధింపులకు సంబంధించిన కేసు నమోదైన నేపథ్యంలో ఆగ్రహం చెందిన నిందితుడు ఆమె ఇంటికి వెళ్లి కత్తితో దాడి చేయగా, అడ్డుకునేందుకు వచ్చిన తల్లిని కిరాతకంగా హతమార్చినట్లు కోర్టు నిర్ధారించింది. నిందితుడిపై నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉన్నట్లు వెల్లడైంది.ఈ కేసును అప్పటి లాలాపేట సీఐ కె. వినయ్ కుమార్ దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయగా, కోర్టులో సాగిన సుదీర్ఘ విచారణ అనంతరం నిందితుడిని దోషిగా తేల్చింది. ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతమైన వాదనలు వినిపించడంతో శిక్ష ఖరారైంది.కేసు దర్యాప్తు, ట్రయల్‌లో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ అభినందించారు.

## ఘనంగా ఏఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

పోడూరు మండలానికి చెందిన ఏడుగురికి పాలకవర్గంలో చోటు

నూతన ఏఎంసీ డైరెక్టర్లకు ఘన సత్కారం



**పోడూరు, ( ప్రజా జ్యోతి ), జనవరి– 8 :** సుమారు నాలుగు నెలల క్రితమే ఆచంట ఏం సి పాలకవర్గ నియామకానికి సభ్యుల పేర్లు ఖరారైన ఎట్టకేలకు గురువారం అట్టహాసంగా అత్యంత వైభవంగా మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో అధ్యక్షతన నిర్వహించారు. కోడూరు పోడూరు మండలానికి సంబంధించి ఏడుగురికి డైరెక్టర్లు ఎక్స్ ఆఫీస్ మెంబర్ పదవులకు చోటు లభించగా మండల కేంద్రమైన పోడూరు గ్రామానికి చెందిన బండి సత్యనారాయణ డైరెక్టర్గా, కవిటం గ్రామానికి చెందిన ఊడిగ శ్రీనివాసరావు ఎక్స్ అఫీషియల్ మెంబర్ గా, అదే గ్రామానికి చెందిన చింతపల్లి రత్నకుమారి డైరెక్టర్గా, పి. పోలవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు సంగినీడి జగదీష్ కుమార్ డైరెక్టర్ గా, పండితవిల్లూరు గ్రామానికి చెందిన నామాల శ్రీనివాస్ డైరెక్టర్ గా, మునుపాటి సత్తిబాబు డైరెక్టర్ గా, గుమ్ములూరు గ్రామానికి చెందిన నక్క మాధవి డైరెక్టర్ గా పదవుల లభించాయి. వీరంతా అతిరథ మహారథుల సమక్షంలో కూటమి పార్టీ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఘన సత్కారం పొందారు. వీరంతా రైతు సంక్షమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా జి ఎస్ రావు జిల్లా పరిషత్ హై స్కూల్ జూబిలీ వేడుకలు



**తాళ్లపూడి, జనవరి 8, ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్ళపూడి మండలం పెద్దేవం గ్రామంలో జి.ఎస్. రావు జిల్లా పరిషత్ హై స్కూల్ సిల్వర్ జూబిలీ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడు తూ సిల్వర్ జూబిలీ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ శాసన సభ్యులు జి శ్రీనివాస నాయుడు,టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కోడి శంకరం, బోడపాటి గంగరాజు, తిగిరిపల్లి గోపి, నామన బూరయ్య తదితరులు పాల్గొన్నారు

## వద్దిపర్రులో ఆర్ఓఆర్ రిసర్వే గ్రామసభ



రైతులకు వివరాలు తెలియజేసిన తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్

**పోడూరు, ( ప్రజా జ్యోతి ), జనవరి– 8:** పోడూరు మండలం వద్దిపర్రు గ్రామంలో ఆర్ ఓ ఆర్ రీ సర్వే సమర్థవంతంగా పూర్తి చేసామని తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫజిల్ అన్నారు. గురువారం వద్దిపర్రు సచివాలయంలో సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రీసర్వే పూర్తి అయినదని రైతులందరికీ తెలియజేశారు.రీసర్వే కి ముందు య. 1131.87 సెంట్లు, 241 సర్వే నెంబర్లు ఉండగా రీసర్వే పూర్తయిన తర్వాత 2195 ఎల్ పి ఎం నెంబర్లుగా మారాయి అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విప్పర్తి శారద,నీటి సంఘం డైరెక్టర్, డిప్యూటీ తహసీల్దారు, ఆర్.ఐ. రైతులు పాల్గొని ఉన్నారు

# గుంతకల్లు-బళ్లారి మార్గంలో ట్రాక్ తనిఖీ నిర్వహించిన డిఆర్ఎం



**గుంతకల్లు జనవరి 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) చంద్రశేఖర్ గుప్తా, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఏడిఆర్ఎం) మరియు సంబంధిత శాఖాధికారులతో కలిసి బుధవారం గుంతకల్లు ఉబళ్లారిఉగుంతకల్లు మార్గంలో విండో ట్రైలింగ్ తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ట్రాక్ ఫిట్‌నెస్‌ను అంచనా వేయడం, ముఖ్యమైన భద్రతా మౌలిక వసతులను సమీక్షంచ డం మరియు మరింత మెరుగుదల అవసరమైన ప్రాంతాలను గుర్తించడం కోవడం. తనిఖీ సమయంలో ట్రాక్ జ్యామితి, సున్నితమైన (వల్నరబుల్) ప్రాంతాల స్థితి మరియు మొత్తం నిర్వహణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

# ప్రభుత్వ సొమ్మును కాజేసిన ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08:** ప్రభుత్వ సొమ్మును అక్రమంగా తన స్వంత ఖాతా, సోదరి ఖాతాలకు బదిలీ చేసుకొని కోటి రూపాయలకు పైగా సొమ్మును అక్ర మంగా స్వాహా చేసిన అహోబిలం పి.హెచ్.సి సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీఖాన్ ను గురువారం అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ తెలిపారు. మీడియా సమా వేశంలో మాట్లాడుతూ.. ఔట్సోర్సింగ్ వైద్య సిబ్బంది జీతాల బిల్లులకు సంబంధించి ఫేక్ బిల్లులను సృష్టించి ఆయన తన స్వంత ఖాతాకు మళ్లించుకోవడం జరిగిందన్నారు. ఆడిట్ అధికారుల విచారణలో ఈ భాగోతం బయటపడడంతో జిల్లా ట్రెజరీ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసు కు సంబంధించి మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు డి.ఎస్.పి ప్రమోద్ వివరించారు. మీడియా సమావేశంలో రూరల్ సీఐ బివి రమణ, ఎస్సై వరప్రసాద్ పాల్గొన్నారు.

# అఖిల భారత బహుజనుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



**గుంతకల్లు జనవరి 8 (ప్రజా జ్యోతి):** అనంతపురం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అఖిలభారత బహుజనుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా కమిటీని వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మనవల ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంసీ నాగరాజు ల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షుడు ముకుందా పురం రవిరాజ్, జిల్లా అధ్యక్షులుగా పి.యాలేరు ఎగిడి గోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం.జయమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్దప్ప గారి గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముంతి మడుగు శ్రీరాముల, చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా కార్యదర్శిగా కనుంపల్లి గోపాల్, జిల్లా కార్యవర్గాన్ని నియమించి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలభారత బహుజనుల సంక్షమ సంఘం సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బాల బాలికలకు దంత పరీక్షలు.



**రుద్రవరశీ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 ...** ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం క్రింద పాఠశాలల్లో చదువుకుంటున్న బాలబాలికలకు డెంటిస్ట్ డాక్టర్ అనుపమ దంత పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో సర్వసాధారణంగా దంత ధావనం సరిగ్గా చేయకపోవడం,ఆహారం తిన్న తర్వాత నోరు పుక్కిలించకపోవడం,నిద్రించే ముందు స్వీట్స్ చాక్లెట్స్ వంటి తీపి పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల వాటిలో కొంత భాగం పళ్ళ సందుల్లో ఇరుక్కొని పోవడం చేత అక్కడ బ్యాక్టీరియా వృద్ధి చెంది పళ్ళు పుచ్చిపోవడానికి ఆస్కారం ఉందన్నారు. తీపి పదార్థాలతో పాటు అతి చల్లని అతి పులుపు పదార్థాలకు దూరంగా ఉంటే, పళ్ళను పది కాలాలపాటు పదిలంగా ఉంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కార చర్యలు వెంటనే చేపట్టాలి.

## ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

**వేసవిని దృష్టిలో పెట్టుకొని అధికారులు తాగునీటి కరువు లేకుండా ప్రణాళికలు తయారు చేయండి.**

**114 చెరువులకు సంబందించి ఎస్టిమెట్స్ పూర్తి చేయండి.**

**వచ్చే ఏడాది లోపు స్వచ్ఛ భారత్ ద్వారా వచ్చిన టాయిలెట్స్ పూర్తి చేయాలి.**

**చిన్న సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలి.**





**కళ్యాణదుర్గం : జనవరి 8,(ప్రజా జ్యోతి).డివిజన్ ఇంఛార్జి శివశంకర్. .:**నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే గారి కార్యాలయం ప్రజావేదికలో డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,ఆర్డీఓ వసంత్ బాబు,డీఎమ్ అండ్ హెచ్ ఓ ఈబీ దేవి,డీఎస్పీ రవి బాబు,తహసీల్దార్లు,ఎంపీడీఓలు,విద్యాశాఖ అధికారులతో నిర్వహించి అక్కడే రాజముద్రతో కొత్తగా జారీ చేయబడిన రెవెన్యూ పట్టాదారు పాసుపుస్తకాలను అందజేసి అక్కడే ప్రజాధర్బార్ గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని నేనే చెప్పిన నేటికి కూడా పరిష్కరించకు ండా ఉన్నారని ఇప్పటికైనా వాటిని పరిష్కరించాలని 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం కాకుండా అవసరమైన మేరకు ఖర్చు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.( గ్రామాల్లో రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసు కోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.అలాగే వచ్చే బడ్జెట్ కోసం కూడా మన నియోజకవర్గం నుంచి ఏవేవి అవసరము న్నాయో వాటికీ తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని,114 చెరువులకు నీరు వెళ్లాలంటే అవసరమైన ఎస్టిమేషన్స్ సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.ప్రతి శాఖ నుంచి మన నియోజకవర్గానికి సంబందించిన పూర్తి చేయాల్సిన పనులు కూడా ఫిబ్రవరి నెలలోపు పూర్తి చేయాలని,స్వచ్ఛ భారత్ ద్వారా మంజూరైన టాయిలెట్స్ కూడ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే తెలియజేసారు..

# కూనవరం పోలవరం నిర్వాసితులకు ఊరట

## స్ట్రక్చర్ వాల్యూ నగదు జమకు చొరవ చూపిన చింతూరు ఐటిడిఎ పీఓ శుభం నొక్వాల్



**కూనవరం,జనవరి 08 (ప్రజాజ్యోతి):**చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ కి కూనవరం మండలం పోలవరం నిర్వాసితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత రెండు నెలలుగా స్ట్రక్చర్ వాల్యూ నగదు జమ కాకపోవడంతో కూనవరం మండలంలోని 41.15 పరిధిలోని గ్రామాల నిర్వాసితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.నగదు జమ అవుతుందా లేదా అన్న అనిశ్చితితో భయభ్రాంతులకు లోనయ్యారు.ఈ సమస్యను గమనించిన కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ని కలిసి నిర్వాసితుల పరిస్థితిని వివరించారు.స్పందించిన ప్రాజెక్టు అధికారి,నిర్వాసితుల పక్షన నిలబడి పండుగలకు ముందే నగదు జమ చేయిస్తానని టీడీపీ నాయకులకు మరియు నిర్వాసితులకు హామీ ఇచ్చారు.అనంతరం ప్రత్యేక చొరవతో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అథరిటీ ఉన్నతాధికారులతో తక్షణమే మాట్లాడి సమస్యను పరిష్కరించారు.ఫలితంగా నిన్నటి నుంచే స్ట్రక్చర్ వాల్యూ నగదు నిర్వాసితుల ఖాతాల్లో జమ అవుతోంది.టీడీపీ నాయకులు, నిర్వాసితులు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కూనవరం టీడీపీ మండల పార్టీ కూడా కృతజ్ఞతలు వ్యక్తం చేసింది.

# రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08 ....** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 2026 క్యాలెండర్ ను రుద్రవరం మండల వ్యవసాయ అధికారి సుమతి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామ చంద్రుడు, రుద్రవరం మండల అధ్యక్షుడు టీ. గు రెడ్డి, మండల నాయకులు మద్దిలేటి పాల్గొన్నారు. రైతు సంఘం నాయకులు రామచంద్రుడు మాట్లాడుతూ నిత్యం రైతాంగం యొక్క విత్తనాలు, ఎరువులు, పంటనష్టపరిహారం, మద్దతు ధరల అమలు సమస్యలతో పాటు, ప్రభుత్వాలు అనుసరించి రైతాంగ వ్యతిరేక విధానాలను రైతులకు వివరించడంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల పక్షన నిలుస్తుందని అన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతుల కోసం పెట్టేఅనేక సంక్షమ పథకాలను రైతులకు చేరవేయడంలో, వాటిని సక్రమంగా వినియోగించుకునేలా రైతుల్ని చైతన్య పరచడంలో అధికారులకు రైతులకు మధ్య రైతు సంఘాలు వారదులుగా పనిచేయాలని, అందుకు రైతు సంఘాల క్యాలెండర్ ఉపయోగపడాలని సూచించారు.

# సంక్రాంతి వేళ అక్రమ మద్యం అడ్డుకట్ట పాలకొల్లు పరిధిలో ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు.



**పాలకొల్లు జనవరి 8 ప్రజాజ్యోతి న్యూస్ :** రాబోయే సంక్రాంతి పండుగను ప్రశాంతంగా, సుఖసంతోషాలతో జరుపుకునేలా ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పన్ను చెల్లించని మద్యం, నకిలీ మద్యం కేసుల్లో గతంలో పాల్పడిన పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెంచామని తెలిపారు. ఈ క్రమంలో ఇరవై మందిని చట్టపరంగా బైండ్ ఓవర్ చేసి, తిరిగి నేరాలకు పాల్పడకుండా చట్టాలపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు చెప్పారు.పండుగ సందర్భంగా ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చే వారు అక్కడ అనుమతితో ఉన్న పన్ను చెల్లించని మద్యాన్ని తెలియక ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువస్తే, రాష్ట్ర ఎక్సైజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే సంబంధిత వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.పండుగల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యం కాపాడే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే, వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియజేసి సహకరించాలని ప్రజలను కోరారు.

# కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్, లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు..

## ఎస్ ఈ టి ఏ ప్రధాన ఉపాధ్యాయుల యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన ఉపాధ్యాయులు.







**కంబదూరు జనవరి: 8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,..** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గౌరవ ఖగోళ శాస్త్రవేత్త మరియు శారీరక తీవ్రమైన వైకల్యం కలిగిన మహోన్నత వ్యక్తి అయినా స్టీఫెన్ హాకింగ్, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, అధ్యక్షతన నిర్వహించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్న . ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంగవైకల్యము ఎప్పటికీ అభివృద్ధికి అవరోధము కాదు అఖండమైన దీక్షతో కృషి చేస్తే అన్ని సమస్యల్ని అధిగమించి ఉన్నతమైన శిఖరాల అవరోహించొచ్చు అందుకు ప్రధానమైనటువంటి ఉదాహరణ స్టీఫెన్ హాకింగ్, అని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఆయనలో కదిలికలు లేకపోయినప్పటికీ ఒక మేదస్సు ద్వారా స్పర్శ ద్వారా ఆయన అనేక అంశాలను కనుగొని ఖగోళ శాస్త్రం గురించి ప్రపంచానికి తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే లూయిస్ బ్రెయిలీ, జయంతి వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్ ఈ టి ఏ ప్రధాన ఉపాధ్యాయుల యూనియన్ కి సంబంధించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్లను మరియు డైరీలను ఉపాధ్యాయులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్న మల్లప్ప, అరుణ, దేవి, లలితమ్మ, అప్సర్ , మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# శాస్త్రీయ భావాలను పెంపొందించాలి జ.వి.వే క్యాలెండర్ ఆవిష్కరణ సభలో విరసం వరలక్ష్మి



**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఆధునిక సమాజంలో మనుషులు ఆధునిక విజ్ఞానాన్ని వినియోగిస్తూ మూఢనమ్మకాలను ఆచరిస్తూ జీవించడం వైరుధ్యంతో కూడుకున్నదని దీన్ని మార్చడానికి ప్రతి పౌరుడు శాస్త్రీయ భావాలను పెంపొందించుకోవాలని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూడూరు వరలక్ష్మ పిలుపునిచ్చారు. గురువారం జన విజ్ఞాన వేదిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లవోలు రమణ అధ్యక్షతన సైన్స్ మూఢనమ్మకాలపై సభ నిర్వహించారు. ఈ సభలో వరలక్ష్మ మాట్లాడుతూ మనం ఇంట్లో నిత్యం ఆధునిక టెక్నాలజీ వస్తువులన్నీ వినియోగిస్తూ మన ఆలోచనలో మాత్రం చాంద్రస భావాలను కలిగి ఉంటున్నామన్నారు. ఇంట్లో పసుపు కుంకుమలను నిమ్మకాయలను భక్తి భావంతో చూస్తాం కానీ అదే నిమ్మకాయలు పసుపు కుంకుమలను నాలుగు రోడ్ల మధ్యలో పెడితే మాత్రం భయపడి పక్కకు తప్పుకొని నడుస్తామన్నారు. శాస్త్రీయ చైతన్యం లేక వల్లే ఇలాంటి భయాలు మనలో కలుగుతాయన్నారు. దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామీణ సమాజంతో పాటు నగరాల్లో జీవిస్తున్న వారిలో దాదాపు 120 రకాల మూఢ నమ్మకాలను సర్వేలో కనుగొన్నామన్నారు. వీటిపై నిరంతరం శాస్త్రీయ వాదనలతో హేతుబద్ధ చింతనలను అందించడం వల్లే వీటి నుండి మనుషులు బయట పడతారన్నారు. ఎస్టియు మాజీ నాయకుడు రషీద్ మాట్లాడుతూ పాఠశాలల్లో సైన్స్ దినోత్సవంను మొక్కుబడిగా నిర్వహిస్తుండడం వలన పిల్లలలో శాస్త్రీయ భావాల పెంపొందడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కిషోర్ రెడ్డి డాక్టర్ నజీర్ భాష, జనవిజ్ఞాన వేదిక నేతలు పోలంకి శ్రీరాములు, రాంబాబు, సృజన సామాజిక వేదిక కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మదేవి, ఆర్ వి జిల్లా కన్వీనర్ మహమూద్, పౌర హక్కుల సంఘం జిల్లా కన్వీనర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో స్వచ్ఛ రథం

## – ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు,జనవరి 08( ప్రజా జ్యోతి )** గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి స్వచ్ఛ రథం పేరుతో శ్రీకారం చుట్టి oదని ఎంపీడీఓ సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి 'స్వచ్ఛ రథం' శ్రీకారం చుట్టిందని, ఈ పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ప్లాస్టిక్ వస్తువులు సహా ఐరన్, అట్టపెట్టెలు ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని,దానికి బదులుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయనుందని తెలిపారు.

చెత్త తీసుకుని ఇచ్చేవి ఇవే..'స్వచ్ఛ రథం' వద్ద పాత ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్, గాజు సీసాలు, స్టీల్, అల్యూమినియం వస్తువులను తీసుకుంటారు. వీటికి విలువ కట్టి.. నిత్యావసరాలైన కొబ్బరినూనె, సర్ఫ్ ప్యాకెట్, బట్టలసబ్బులు, ఒంటి సబ్బులు, టీ, కాఫీ పౌడర్లు, లేస్ ప్యాకెట్లు, పేస్ట్, షాంపూ ప్యాకెట్లు, ఉల్లిపాయలు, టూత్ బ్రష్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమపిండి, వేరుశనగ గుళ్లు, మినపగుళ్లు, కందిపప్పు తదితర నిత్యావసరాలు ఇస్తారు.

# సాంస్కృతిక వైవిధ్యాన్ని జరుపుకోవడం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం లక్ష్యం.




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 08** ...ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో వివిధ సాంస్కృతిక, భాషా మరియు విద్యా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, భాషా వైవిధ్యంపై అవగాహన, సాంస్కృతిక సమన్వయం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ఇతర రాష్ట్రాల భాషల పరిచయం, సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, గీతాలు, ప్రసంగాలు, క్విజ్‌లు, పోస్టర్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాలు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన, దివాకర్ మరియు హబ్బీబ్‌ల అధ్వర్యంలో విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడంతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.మా ఉపాధ్యాయుల సహకారం మరియు విద్యార్థుల చురుకైన పాల్గొనడం ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చింది అని అన్నారు.

ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ భావన, సాంస్కృతిక గౌరవం మరియు సమైక్యతను పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని పాఠశాల ఉపాధ్యాయుల అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలుగొన్నారు.

# మడకశిర శివారులో చెడ్డీ గ్యాంగ్ కలకలం

## పోలీసుల అప్రమత్తత ప్రజలకు హెచ్చరికలు




**మడకశిర, నియోజకవర్గం ఇంచార్జ్ జనవరి 8 (ప్రజా జ్యోతి) ...** మడకశిర :పట్టణ శివారు ప్రాంతాల్లో చెడ్డీ గ్యాంగ్ దొంగల సంచారం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారికంగా హెచ్చరికలు జారీ చేశారు.పోలీసుల ప్రకారం, ఈ గ్యాంగ్ సభ్యులు రాత్రి సమయంలో తలుపులు తట్టడం, కాలింగ్ బెల్ మోగించడం, ప్రమాదం ఉందని అరవడం వంటి మార్గాలను ఉపయోగించి ఇంట్లోకి ప్రవేశించే ప్రయత్నాలు చేస్తున్నట్లు గుర్తించారు. ప్రజలు నిర్ధారణ లేకుండా తలుపులు తీయరాదని, అనుమానాస్పదులపై వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని ఈ గ్యాంగ్ దొంగతనాలకు పాల్పడుతోందని పోలీసులు తెలిపారు. వివాహాది శుభకార్యాల నిమిత్తం బయట ఊర్లకు వెళ్లే వారు తమ ఇళ్లలో బంగారు ఆభరణాలు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేర నిరోధానికి తోడ్పడవచ్చని తెలిపారు. అత్యవసర సమయంలోసంప్రదించవలసిన నంబర్లు- మడకశిర ఎస్ఐ: 9490112475 – మడకశిర సీఐ: 9440796820 పోలీసుల కృషితో పాటు ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం నిత్యావసర వస్తువులు అందజేత.




**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 8.** యలమంచిలి మండలం చించినాడ కు చెందిన గతంలో పాత్రికేయునిగా పనిచేసిన పెన్నేటి వెంకటేశ్వరరావుకు బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో వైద్య చికిత్స పొందుతూ కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారు. అతని కుటుంబానికి పాలకొల్లు వైఎస్ఆర్ సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి, కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇన్ ఛార్జి కర్రా జయ సరిత గురువారం నిత్యావసర సరుకులు. బియ్యం బస్తా, కొంత నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో చించినాడ వైస్సార్సీపీ అధ్యక్షురాలు డి రాజా మణి , వైఎస్ఆర్సీపీ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దేవా రాజేష్ కుమార్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రాపాక శివ కుమార్ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**చింతూరు..జనవరి. 8( ప్రజా జ్యోతి)ఫ** చింతూరు మండలం తులసిపాక గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ ఆటలు పోటీలు నిర్వహించారు. కుర్చీ లెమన్ స్పూన్ తదితర ఆటలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు మడిమి శ్రీదేవి కార్యదర్శి పద్మ ,మాజీ జడ్పిటిసి ముర్రం రంగమ్మ, మల్లం సుబ్బమ్మ చిన్నమ్మ రమాదేవి శాంతమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మౌర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా పేరూరి శ్రీనివాస రావు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**బీజేపీ ఓబీసీ మౌర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా పేరూరి శ్రీనివాస రావు నియమితులయ్యారు. పొందూరు మండలం లోలుగు గ్రామానికి చెందిన ఈయన జిల్లా ఓబీసీ నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లా ఓబీసీ అధ్యక్షలు లక్కోజు ధర్మారావు ,స్టేట్ నాయకులు ,జిల్లా నాయకులు చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ పదవిలో నియమించేందుకు కృషి చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర్ రావు , పైడి వేణుగోపాలం , అట్టాడ రవిబాబ్జీ , పసుపు లేటి సురేష్ , బాబు సింగ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేస్తానని తెలిపారు. అందరి నాయకులను ,కార్యకర్తలను కలుపుకుంటూ సమన్వయం చేస్తూ తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తేజేశ్వర్ రావు , రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి కంటుభుక్త శ్రీనివాస్ రావు , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శ్రీనివాసులు నాయుడు , సురేష్ బాబు సింగ్ , చిన్నం నాయుడు , రౌతు చిరంజీవి , లక్కోజు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. ఈయన నియామకం పట్ల పార్టీ సీనియర్ నాయకులు కిల్లి శ్రీరామ్మూర్తి ,బలివాడ సత్యన్నారాయణ ,కొంచాడ నాగేశ్వర రావు , వండాన నాగేశ్వర రావు ,కూన శ్రీరామ్మూర్తి ,మండల అధ్యక్షులు వెంకట అప్పలనాయుడు ,సింహాచలం , వండాన రామారావు ,కందాన లక్ష్మణ రావు, ఆర్టిజన్ సెల్ జిల్లా కన్వీనర్ దుర్గా ప్రసాద్ ,విశ్వ బ్రాహ్మణ పొందూరు ,జి సిగడాం మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పకృతి పరిరక్షణ, పర్యావరణ అంశంపై విద్యార్థులకు అవగాహన.

## శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా గ్రీన్ కలర్ డే కార్యక్రమం.

## పిల్లల్లో ప్రకృతి ప్రేమను పెంపొందించడం ఈ గ్రీవెన్స్ డే లక్ష్యం.అకాడమీ డైరెక్టర్ నరసింహాచారి.



**కళ్యాణదుర్గం : జనవరి 8,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. ...** నేడు కళ్యాణదుర్గం పట్టణం నందు శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో గ్రీన్ కలర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి యూకేజీ విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.గ్రీన్ కలర్ డే సందర్భంగా చిన్నారులకు ఆకుపచ్చ రంగు ప్రాముఖ్యత,ప్రకృతి పరిరక్షణ,మొక్కల అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.యూకేజీ టీచర్లు భారతి ,శివాని,అంజలి,శిరీషఅలాగే నర్సరీ ఉపాధ్యాయులు అమ్మాజాన్ ,యశోద ,అమృత,మంజుల చిన్నారులకు పచ్చదనం ప్రాముఖ్యతను సులభమైన ఉదాహరణలతో వివరించారు.ఈ సందర్భంగా కొంతమంది చిన్నారులు మొక్కల రకాలను ప్రదర్శించడంతో పాటు,ఆదిమానవుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నారు.విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత కళను తెచ్చాయి.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు శ్రీ నరసింహాచారి గారు మరియు శ్రీ విశ్వనాథ్ గారు పాల్గొని,టీచర్లను మరియు పిల్లలను అభినందిస్తూ చిన్న వయసులోనే పర్యావరణంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అలాగే ప్రత్యక్ష అభ్యసన విధానంలో ఇది ఒక భాగమని తెలిపారు.పిల్లల్లో ప్రకృతి ప్రేమను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ గ్రీన్ కలర్ డే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

## – ఆరుగురు బాధితులకు సుమారు రూ. 3 లక్షల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే బోండా ఉమా



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు భరోసా లభిస్తుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమా మహేశ్వర రావు అన్నారు. అనారోగ్యం ,తదితర కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటుగురు బాధితులకు సుమారు 3 లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బోండా ఉమా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ అనుకోని అనారోగ్యాలు , కుటుంబాలను తీవ్ర సంక్షభంలోకి నెట్టే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందన్నారు. పేదలు చికిత్స కోసం ఆందోళన చెందకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఈ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులను తీసుకువస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో.స్తానిక నాయకులు , కార్యకర్తలు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ స్కూల్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎంపీ రంగయ్య.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 8,(ప్రజా జ్యోతి). ..** కుందుర్పి మండల కేంద్రానికి చెందిన మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ మూర్తి ప్రస్తుతం అనారోగ్యంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగింది.లక్ష్మణ్ మూర్తి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్న రంగయ్య ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షస్తూ లక్ష్మణ్ మూర్తి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.తలారి రంగయ్య వెంట ఎనుములదొడ్డి సర్పంచ్ విజయకుమార్ కూడ వెళ్లి మనోధైర్యాన్ని కల్పించి, నీవు తొందరగా కోలుకోవాలని నేను మన పార్టీ నాయకులు అందరూ కోరుకుంటున్నాము.

## అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలు



**బద్వేలు, జనవరి 08 (ప్రజా జ్యోతి) ...** అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం బద్వేలు బాలుర హై స్కూల్ నందు. ఉదయం 9 కి ప్రారంభమవుతాయని బద్వేలు అఖిలభారత రెడ్డి సంఘం వారు తెలిపారు బద్వేలు వారు నిర్వహించే వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలలో నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొనవచ్చునని వాలీబాల్ పోటీల్లో పాల్గొనే టీమ్ లు 500 ఎంట్రీ రుసుము చెల్లించవలచి ఉంటుందని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ల. వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తెలిపారు ఈ ఓపెన్ టోర్నమెంట్ వాలీబాల్ పోటీలలో పాల్గొనే టీమ్ లు వారి యొక్క టీం పేరు ఊరు నమోదు చేసుకోవాలని అదేవిధంగా విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా. ఈ పోటీలలో పాల్గొనే యువకులు జనవరి 10 తేదీ లోపల ఈ ఫోన్ నెంబర్ 7013244794 కు ఫోన్ ఫోన్ చేచి మీ యొక్క టీం పేరు, ఊరు నమోదు చేసుకోవాలని, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తుమ్మలూరు సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షుడు బిజి వేముల రమణారెడ్డి పాల్గొన్నారు.

## వక్క తోటకు నిప్పు: రైతుకు రూ.30 వేల నష్టం

### తోటకు నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు
### రైతు ఆవేదన ప్రభుత్వం స్పందించాలి



**మడకశిర, నియోజకవర్గ ఇన్చార్జ్ (ప్రజా జ్యోతి) జనవరి 8:** రొళ్ల :మండలంలోని కొత్తపాళ్యం గ్రామంలో గురువారం సాయంత్రం దుండగులు రైతు సన్నమారప్పకు చెందిన వక్క తోటకు నిప్పుపెట్టిన ఘటన కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు తోటలోకి ప్రవేశించి నిప్పు పెట్టినట్లుఅనుమానిస్తున్నారు.ఈ ఘటనలో మూడేళ్ల వయస్సున్న 30 వక్క చెట్లు పూర్తిగా కాలిపోయాయి. అంతేకాకుండా తోటలో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన సుమారు 600 మీటర్ల లేటరల్ పైపు కూడా అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనతో రైతుకు సుమారు రూ.30 వేల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు అంచనా వేయబడింది.తన తోటను చూసి తీవ్ర ఆవేదనకు గురైన రైతు సన్నమారప్ప, "మూడేళ్లుగా ఎంతో శ్రమించి పెంచిన తోటను ఇలా నాశనం చేయడం బాధాకరం. ప్రభుత్వం స్పందించి నన్ను ఆదుకోవాలి," అని వాపోయారు.స్థానికులు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధిత రైతుకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అతికిరాతక హత్యకు కఠిన శిక్ష

### సమగ్ర దర్యాప్తుతో న్యాయం
### పోలీసులపై ఎస్పీ ప్రశంసలు

**బాపట్ల జనవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ...** నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యను అతి కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తెనాలి 11వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.శ్రీనివాసులు గురువారం తీర్పు వెలువరించారు.2022 సంవత్సరంలో జరిగిన ఈ హత్య కేసులో నిందితుడు నర్రా నాగరాజు ఏ దిబ్బడు (32) పై అభియోగాలను కోర్టు నిరూపితమని తేల్చింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనపు శిక్ష విధించనుంది.

**కేసు నేపథ్యం:** నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన నర్రా రమాదేవి (27)కి నిందితుడు నాగరాజుతో వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిందితుడు తరచూ మద్యం సేవించి భార్యతో గొడవపడేవాడు. 03.12.2022 తేదీన ఉదయం భార్యను కొట్టి ఆమెను పుట్టింటికి పంపించాడు.అదే రోజు సాయంత్రం కత్తితో మృతురాలి తల్లిదండ్రుల ఇంటికి వచ్చిన నిందితుడు, ఈరోజు నిన్ను చంపుతాను అంటూ బెదిరించి, అడ్డుకునే వారిని తోసివేసి రమాదేవి మెడపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో రమాదేవి అక్కడికక్కడే మృతి చెందింది.



**దర్యాప్తు ట్రయల్:** ఫిర్యాదిదారు పచ్చబట్ల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు సి, ఆర్ .చీశీ.128/2022 కింద ఐపీసీ, 302, 450 సెక్షన్లతో కేసు నమోదు చేశారు. అప్పటి రేపల్లె రూరల్ సీఐ ఏ.శివశంకర్ సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, 06.03.2023న చార్జిషీట్ దాఖలు చేశారు.జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోలీసులు సాక్షలను సమర్థవంతంగా కోర్టుకు హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివరావు బలమైన వాదనలు వినిపించడంతో నిందితుడిపై నేరం నిరూపితమైంది.

**ఎస్పీ అభినందనలు:** ఈ కేసులో సమగ్ర దర్యాప్తు చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. నిందితులకు కఠిన శిక్షలు పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుందని, సమాజంలో నేరాలపై భయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

# 'విలీన' ప్రయాణం.. నిత్యం నరకం!

### బస్సులు లేక గిరిజన ప్రాంతాల్లో రవాణా కష్టాలు
### ప్రమాదం జరిగితే బస్సులు ఆపేస్తారా ?
### విలీన మండలాల ప్రజల గోడు పట్టదా ?
### ఘాట్ ప్రమాదం సాకుతో రాత్రి సర్వీసుల నిలిపివేతపై ఆగ్రహం
### కలెక్టర్ స్పందించి ప్రజల గోడు వినాలి
### మాజీ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి

**కూనవరం,జనవరి 08 (ప్రజాజ్యోతి):** విలీన మండలాలైన కూనవరం, వి.ఆర్.పురం ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యాలు లేక సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం,రాత్రి వేళల్లో బస్సు సర్వీసులు పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ జడ్పిటిసి కన్యకా పరమేశ్వరి, మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం వారు మాట్లాడుతూ,స్థానిక రవాణా సమస్యలను ఏకరువు పెట్టారు. ఉదయం వేళల్లో సరైన బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఉద్యోగులు విధులకు సకాలంలో హాజరు కాలేకపోతున్నారని వారు పేర్కొన్నారు.ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్లే విద్యార్థులు స్కూళ్లు,కాలేజీలకు చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని,ఇది వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గత నెలలో మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదాన్ని సాకుగా చూపి, మరుసటి రోజు నుంచే రాత్రి పూట బస్సు సర్వీసులను అధికారులు నిలిపివేశారని వారు విమర్శించారు.దీనివల్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైందని తెలిపారు.వైద్యం కోసం అత్యవసరంగా రాజమండ్రి, కాకినాడ వంటి నగరాలకు వెళ్లాల్సిన గిరిజన, గిరిజనేతర ప్రజలు రాత్రి వేళ ల్లో రవాణా సౌకర్యం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, నిలిపివేసిన రాత్రిపూట బస్సు సర్వీసులను యథవిధిగా పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభా, అవసరాల దృష్ట్యా కనీసం రెండు అదనపు బస్సు సర్వీసులను కొత్తగా ఏర్పాటు చేయాలని కోరారు. విలీన మండలాల ప్రజల గోడును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, తక్షణమే రవాణా సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.






# బోదకాల వ్యాధిని ప్రథమ దశలో నివారించవచ్చు

### కోటవీధి వైద్యాధికారి సౌమ్య



**బద్వేల్ జనవరి 8 (ప్రజా జ్యోతి న్యూస్) ...** బోదకాలు వ్యాధిని ప్రథమ దశలోనే నివారించవచ్చని కోటవీధి యుపిహెచ్సి వైద్యాధికారి సౌమ్య అన్నారు. పట్టణంలోని గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే కార్యక్రమం జరిగింది. బోదకాలు వ్యాధి గ్రహస్తులకు తీసుకోవలసిన జాగ్రత్తలు వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కోటవీధి పరిధిలో 8 సురేంద్ర నగర్ పరిధిలో 2 పైలేరియా కేసులను గుర్తించడం జరిగింధన్నారు . మలేరియా సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహా రెడ్డి మాట్లాడుతూ బోదకాల వ్యాధిగ్రస్తులకు కిట్లు మరియు మందులను ఇవ్వడం జరిగింధన్నారు. దోమ కాటు వలన బోదకాలు వ్యాధి వస్తుందన్నారు . ప్రతిరోజు లార్వా ఫీవర్ సర్వే చేయడం జరుగుతుందన్నారు. లార్వాను పూర్తిగా అరికట్టినప్పుడే దోమల నివారణ జరుగుతుందన్నారు. శుభ్రత దోమల నివారణలలో ప్రజల పాత్ర ఉండాలన్నారు. ఇంటి ఆవరణ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే ప్రతీ సోమవారం కీటక జనత వ్యాధులకు సంబంధించి ఆయా ప్రదేశాలను గుర్తించి యాప్ ల ద్వారా పై అధికారులకు తెలియజేయపరిచి శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ వెంకటమ్మ వైద్య సిబ్బంది శ్రీరామయ్య, జనార్దన్ రావు , ఏఎన్ఎం ,ఆశాలు పాల్గొన్నారు.

# కేజీబీవీ ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీస్



O/o. The Additional Project Coordinator,
A.P. SS, Kurnool

**SHOW CAUSE NOTICE**

**Rc. No. 3317/A3/KGBV Pd.kadabur/2025, dt:08.01.2026.**

Sub: AP.SS, Kurnool – KGBV Peddakadabur – Visit remarks of Additional Project Coordinator at KGBV Peddakadabur – Show cause notice – Issued - Reg.
Ref: Oral Instructions of the Additional Project Coordinator, AP SS, Kurnool.

&&&

It is informed that, the Additional Project Coordinator, AP Samagra Shiksha, Kurnool has visited KGBV, Peddakadabur on 07.01.2026 and verified the academic standards and facilities provided to the students. During the inspection, the following lapses were noticed:

- Store rice was served to the students instead of fine rice.
- Rasam was prepared in a watery condition and with poor quality.
- Dal was not served hot and was found to be cold at the time of serving to the students.

The above lapses are not acceptable as it is the effect the Dietary issues and academic standards of the students due to not provide to protein food as per menu.

In view of the above, the Principal, KGBV, Peddakadabur is instructed to submit the detailed explanation why the disciplinary action should not be initiated against her on the above lapses to the under signed within 3 days, soon after receipt of these Show Cause Notice. If the explanation is not submitted within the time, disciplinary action will be initiated against her as per norms of the State Project Director, APSS Amaravathi.

Additional Project Coordinator
A.P SS Kurnool

To
The Principal, KGBV, Peddakadabur.
Copy submitted to the District collector and Chairman AP SS Kurnool.

పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్బీ లోకరాజు బుధవారం రోజున అకస్మాత్తుగా తనిఖీ చేశారు బాలికల భోజన వసతి పరిశీలించారు సన్నబియ్యంకు బదులు లావుబియ్యంతో భోజనం తయారు చేయడంపై విద్యాలయం ప్రత్యేక అధికారిని రుక్సానా పర్వీన్, వెండర్ పై గురువారం రోజున షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసం నాశరకంగా ఉందన్నారు కోడిగుడ్డు కర్రీ సైతం తక్కువ మోతాదులో ఉండటంతో బాలికలు సమకూర్చే భోజనం వసతి పై అసంతృప్తి వ్యక్తం చేశామన్నారు అయితే గత కొన్ని నెలలు కూడా పిల్లలకు సరిగ్గా భోజనం పెట్టడం లేదని తల్లిదండ్రులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని తల్లిదండ్రులు తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి కొన్ని నెలల కిందట జిల్లా సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ నిమ్మల రామానాయుడు బహిరంగంగా కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ పైన ఫిర్యాదు చేయడం జరిగింది పాఠశాలలో పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పాఠశాల పైన తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని సమావేశంలో బహిరంగంగా మాట్లాడడం జరిగింది అయితే జిల్లా అధికారులు స్పందించి మండల విద్యాశాఖ అధికారి తనిఖీలు చేపట్టే ఉన్నతాధికారులకు రిపోర్టు పంపించడం జరిగింది.అందుకుగాను ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని తెలిపారు

# అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, కడప నందు పోలీస్ కళా-జాగృతి బృందం నాటక ప్రదర్శన





**జనవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**
కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, కడప నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు బృందంచే 'ఓయువతా... మేలుకో" నాటక మరియు పాటల నృత్య ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.కె.దిన్నె సిఐ బాలమద్దిలేటి మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. నేటిసమాజంలో యువత "డ్రగ్సుకు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తుపదా ర్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ సాయి కుమార్ మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి, సమాజానికి కూడా మీవంతు ఉపయోగపడాలని హితవు పలికారు. ఫ్యాక్షన్ జోన్ డబ్ల్యూ.ఎస్.ఐ లక్ష్మదేవి మాట్లాడుతూ సైబర్ నేరాలు మరియు మహిళా భద్రత, శక్తి-యాప్ పై విద్యార్థులకు వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగిల్ టీం గుణశేఖర్ విద్యార్థులచే "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. "పోలీసు కళా-జాగృతి బృందం" నాటక మరియు పాటల నృత్య ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలో దాదాస్ డి-అడిక్షన్ సెంటర్ టీమ్ రామ్మోహన్, దిలీఫ్, బృంద సభ్యులు, కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్

## కేటీఆర్‌కు పొంగులేటి సవాల్

**ఖమ్మం :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పు లేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకు



లు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?" అంటూ ప్రశ్నించారు.

**22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు**

సంక్రాంతి వేళ రాష్ట్ర ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లను నిర్మించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి వ్యక్తికి సొంతింటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో ప్రతి సవంత్సరం 2 విడతలుగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందన్నారు. అలాగే ఇళ్లు మొదటు పెట్టిన ప్రతి ఒక్కరికి బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఇతర ఎమ్మెల్యేలు సైతం రాష్ట్రంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని తన దృష్టికి తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. దాంతో పాటు ఇంతకు ముందు గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ్నాన్ని కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. వాటిపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు.ఇదిలా ఉండగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కడితే కమీషన్ వస్తుందని ఆలోచించిన గత ప్రభుత్వం.. పేదవాడి సొంతింటి కళను మాత్రం పట్టించుకోలేని విమర్శించారు. గృహ నిర్మాణ శాఖను సైతం నాశనం చేసిందని ఫైర్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందన్నారు.

# దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం

**బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**

**ఓటం మేఘారెడ్డి**



**వనపర్తి :** దివ్యాంగులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు గాను రేవంత్ సర్కార్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జిల్లాలోని 730 మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత సంవత్సరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ భవనానికి 1000 గజాల స్థలం కేటాయించడం జరిగిందని, అట్టి స్థలంలో భవన నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు.దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని, సమాజంలోని అన్ని రంగాల్లో సకలాంగులతో సమానంగా పోటీ పడుతున్నారని కొనియాడారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యం అయినప్పటికి దివ్యాంగులకు ఇస్తామని ఏదైతే మేనిఫెస్టోలో పొందుపరిచామో వాటిని ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా తరపున జిల్లాలోని దివ్యాంగులకు 70.73 లక్షల విలువ గల ఉపకరణాలు 728 మంది దివ్యాంగులకు ఇస్తున్నందుకు యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ కార్పొరేషన్లు సి.ఎస్.ఆర్., ఎ.డి.బి నిధులు వనపర్తి జిల్లాకు అత్యధికంగా కేటాయించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.అనంతరం దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 మందికి ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలింకో డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, గ్రిడ్ కార్యనిర్వాహక సంచాలకులు యం.కె. రమేష్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి. డబ్ల్యు. ఓ సుధారాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుఫిన్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు.



**చింతూరు,జనవరి 8.( ప్రజా జ్యోతి )** చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం నాడు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి సంక్రాంతి పాటలు పాడుతూ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలను నిర్ణయించుటకు న్యాయ నిర్ణేతలుగా కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ కే.గణేశ్వర రావు లు పాల్గొని ముగ్గులు బాగా వేసిన వారిని విజేతలుగా నిర్ణయించడం జరిగింది.మొదటి బహుమతి కుంజా కల్యాణి, ద్వితీయ బహుమతి పి. సాయి మేఘన, తృతీయ బహుమతి శ్వేత లను విజేతలుగా నిర్ణయించారు.అంతేకాకుండా ముర్రం సీతాలక్ష్మ, ప్రవళిక మరియు సత్యలకు కన్సలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అప్పల నాయుడు, భూలక్ష్మ,దుర్గా ప్రసాద్, సుశీల, రాము, శివయ్య,విజయలక్ష్మ, సాయి చంద్రిక,చంద్రశేఖర్, సూర్యనారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓనీల ఫంక్షన్‌కు వైఎస్ఆర్సిపి నాయకుల హాజరు

**మడకశిర యువజన విభాగం నేత కుటుంబ వేడుకలో నేతల సమాగమం**





**మడకశిర, నియోజకవర్గ ఇన్చార్జ్ (ప్రజా జ్యోతి) జనవరి 8 ...** మడకశిర ;నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు శేషాద్రి కుమార్తె ఓనీల ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి మరియు లీగల్ సెల్ అధ్యక్షులు వై.సి. గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి టిడిపల్లి రంగనాథ్, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు నరసింహ, సికిందర్, మల్లికార్జున, సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, ఓం కుమార్, మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు అంజలి, రఘునందన్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్లు ధను, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం వైఎస్ఆర్సిపి నాయకుల మధ్య సాన్నిహిత్యాన్ని, పార్టీ పట్ల నిబద్ధతను ప్రతిబింబించింది

# చింతూరు ఐటీడీఏ పీఓను కలిసిన ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ఐటీడీఏ పీఓకు వినతి**



**చింతూరు,జనవరి 08 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా చింతూరు లోని గిరిజన సమీకృత అభివృద్ధి కార్యాలయం (ఐటీడీఏ)లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మ గురువారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ పరిధిలోని చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా ప్యాకేజీ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 34 గ్రామాలను 45 కాంటూర్ నుంచి 41 కాంటూర్‌లోకి తీసుకువచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుతం 45 కాంటూర్‌లో ఉండి అధికంగా ముంపునకు గురవుతున్న మరికొన్ని గ్రామాలను కూడా 41 కాంటూర్‌లోకి చేర్చాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఐటీడీఏ పీఓ శుభం నొక్వాల్ ఈ అంశాలను పరిశీలించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిచ్చడి మురళి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,